


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 26, జూన్, 2025





# చదువు.. "కొంటున్నారు"

- తల్లిదండ్రులకు మోయలేని భారంగా పిల్లల చదువులు
- ప్రతి ఏటా పెరిగిపోతున్న ఫీజులు
- ఎల్.కే.జి చదువులకే ఆస్తులు అమ్మే పరిస్థితి
- కార్పొరేట్ మాయలో విద్యావ్యవస్థ, తల్లిదండ్రులు
- ఒకప్పటి చదువుకి.. ఇప్పటికీ ఎంతో తేడా...?

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఒకప్పుడు చదువంటే ఎంతో గౌరవం. తమ పిల్లలు మాలా కాకూడదు.. ఉన్నత చదువులు చదువుకోవాలనే కోరిక తల్లిదండ్రుల్లో బలంగా ఉండేది. కానీ ఇప్పుడు ఇదే చదువంటే భయపడాల్సిన పరిస్థితి. ఒకప్పుడు డిగ్రీ నుంచి పీజీ వరకు చదివినా.. కనీసం రూ 5 వేలు వరకు ఖర్చు చేయని పరిస్థితి ఉండేది. 1వ తరగతి నుంచి పీజీ వరకు చదివి ఐఏఎస్ లు, ఐపీఎస్, ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సాధించిన వారు ఉన్నారు. కానీ 20ఏళ్లుగా చదువుల గతి తప్పింది. డబ్బుంటే తప్ప చదువులు ముందుకు సాగడం లేదు. కనీసం ఎల్.కే.జి చదవాలన్నా లక్షలకు లక్షలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. కార్పొరేట్ రంగం అన్ని రంగాల్లోకి చొరబడినట్టే విద్యారంగంలోకి కూడా అడుగుపెట్టి.. చదువంటే ప్రభుత్వ బడిలో చెప్పేది కాదు.. తాము నిర్ణయించేదన్నట్టు శాసిస్తున్నారు.

వివరాలు 2 లో..



- వన మహోత్సవానికి నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయండి
- మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యచరణ
- చింతకాని మండలం వందనం గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాని ఆదర్శంగా నిలుపాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



2లో

**ఖమ్మం, జూన్ -25 :** పచ్చదనం పెంపొందించేందుకు నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలు సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ చింతకాని మండలంలో బుధవారం పర్యటించారు. వందనం గ్రామంలోని నర్సరీ ని సందర్శించి, నర్సరీ అంతా కలియతిరిగి మొక్కలను పరిశీలించారు. జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని, మొక్కల సంరక్షణకు చేయాల్సిన కార్యచరణ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాకు ఆదర్శంగా నిలపాలన్నారు.



- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

## పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి...

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల



2లో

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -25 :** పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వానలు రాక ముందే కార్పోరేషన్ అధికారులు ప్రత్యేక చొరవతో కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండకుండా, ఎక్కడా చెత్త పేరుకొని పోకుండా, దుర్గందం రాకుండా 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకుని గత 20 రోజులుగా ప్రతి డివిజన్ లో ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నారని అన్నారు.

### ఎల్లాపురంలో విద్యుత్ షాక్ తగిలి

## తండ్రి కొడుకుల మృతి

### తల్లికి తీవ్ర గాయాలు



2లో

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** బట్టలను ఆరేయడానికి వెళ్లిన తండ్రికి కరెంట్ షాక్ తగిలి గిలగిలా కొట్టుకుంటుండగా రక్షించబోయిన కుమారుడు సైతం కరెంట్ షాక్కు గురై కింద పడిపోగా తల్లి వచ్చి వారిని ముట్టుకోవడంతో ఆమె కూడా కరెంట్ షాక్ గురైంది.

# చదువు..''కొంటున్నారు''

మొదటి పేజీ తరువాయి

ఈ కార్పొరేట్ మాయంలో పేదవాడి నుంచి మధ్య తరగతి వరకు అంతా చిక్కుకుని లక్షలకు లక్షలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. సగటు తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం అప్పులపాలవుతున్నారు. అమ్మో ఏంటీ చదువులు అని భయపడిపోతున్నారు...

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఇష్టారాజ్యం..

విద్యా సంవత్సరం మొదలవుతుందనగానే విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలవుతోంది. ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు గుర్తొస్తేనే భయం వేస్తోంది. ప్రతి ఏటా ఒక పద్ధతి, ఒక విధానం అంటూ లేకుండా 20 నుంచి 50 శాతం పెంచుతున్న పాఠశాలలు బోలెడు ఉన్నాయి కేవలం ఫీజులే కాదు డోనేషన్లు, డెవలప్మెంట్ ఛార్జీలు, పుస్తకాలు, బ్యాగ్ లు, యూనిఫామ్ లు అని రకరకాల ఫీజుల పేరుతో దోపిడి జరుగుతోంది. రూ.లక్షలకు లక్షలు ఫీజులు ఒక ఎత్తయితే.. యూనిఫాంలు, పుస్తకాలు, బ్యాగుల ఇతరాల పేరుతో జరిగే దోపిడీ అంతా ఇంతా కాదు. కానీ మా పిల్లోడు ఫలానా కార్పొరేట్ స్కూల్లో చదువుతున్నాడు.. అక్కడ చదివితేనే మంచి ర్యాంకులు వస్తాయి.. అక్కడ చదవడమే ఒక ప్రస్టేజ్ గా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. చదువులు మోయలేని భారంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూనే ఇందులో కూరుకుపోతున్నారు. ప్రభుత్వ అధికారులు నియంత్రణకు చర్యలు చేపడుతున్నామంటున్నారు. అయినా విద్యా సంవత్సరాలు గడుస్తున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు రావట్లేదు. ముఖ్యంగా సామాన్య జనాలకు ప్రైవేటు విద్య భారంగా మారింది. ఇప్పటికే పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావుడి నెలన్నర క్రితం నుంచే ఉంది. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుంటే.. ఇటు ప్రైవేట్ స్కూళ్లలో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియ వేగంగా కానిచ్చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల కోసం బడిబాట కార్యక్రమం ప్రారంభించే లోపే ప్రైవేటు పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టేస్తున్నారు.

## చదువు కాదు.. అంతా దోపడీనే...

వాస్తవంగా పాఠశాలల్లో చదువు మాత్రమే చెబుతారు. వ్యాపారాలు చేయరు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం.. చదువుతో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, తీరా అక్కడ పాఠశాలకు వెళ్తే.. విద్యాసంవత్సరం తొలి నెలలో జరిగే వ్యాపారం అంతా ఇంతా కాదు. అసలు ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించడమే ఒక తప్పు. దీనికి తోడు తమ పాఠశాల పేర్లతో ముద్రించిన పుస్తకాలు, బ్యాగులు విక్రయించేస్తున్నారు. 1వ తరగతి పిల్లాడికి పుస్తకాలు కొనాలంటే సుమారు 4 నుంచి 7వేలకు ఉంటుంది. అదే పదవ తరగతికి అయితే 8 నుంచి 11వరకు ఉంటుంది. ఇది కేవలం పుస్తకాలు మాత్రమే. ఇక టై,బెల్ట్, షూ,యూనిఫాం ఇలా చాలానే ఉన్నాయి. ఆ యాడ్ ఈ యాడ్ అంటూ మధ్యలో వసూళ్ల ప్రక్రియ కూడా ఉంటుంది. ఈ వ్యాపారం మొత్తం పాఠశాలల్లో బహిరంగంగా జరుగుతోంది. బయట మార్కెట్‌తో పోల్చితే పాఠశాలల్లో విక్రయించే వివిధ సామగ్రి ధరలు నాలుగైదు రెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. కుటుంబంలో ఇద్దరు పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉన్న చోట రూ 15 వేల నుంచి 20 వేల వరకు కేవలం వస్తువుల కొనుగోలుకే వెచ్చించాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. వాస్తవంగా ఇది మధ్య తరగతి వర్గాలకు మోయలేని భారం. సంవత్సరానికి ఒ క్కో విద్యార్థికి రూ. 80 నుంచి రూ 2లక్షల వరకు వెచ్చించే పరిస్థితులు ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ఈ దోపిడీ 90శాతం జరిగిపోయింది. అయినా నిబంధనలు అమలయ్యేలా చర్యలు చేపట్టాల్సిన విద్యాశాఖ అధికారులు ఎక్కడున్నారో తెలియడం లేదు. ఇవన్నీ చూస్తున్న సగటు మధ్య తరగతి తల్లిదండ్రులు ఒకప్పటి చదువుకు ఇప్పటికీ ఎంత తేడా అంటూనే. తమకు ఈ భారం తప్పదంటూ అప్పులు చేసి మరీ పిల్లల్ని బడులకు పంపుతున్నారు.

# పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి





మొదటి పేజీ తరువాయి

ప్రతి ఇంటి నుంచి చెత్తను రోజూ సేకరిస్తున్నట్లు, రోడ్లు, డ్రైయిన్ లలో చెత్త వేయవద్దని అన్నారు. పరిశుభ్రమైన ఖమ్మం తయారు చేసేందుకు కార్పొరేషన్ చేసే కృషికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు, మన పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి డివిజన్ లో ఉన్న డ్రైయిన్లను శుభ్రం చేయడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 11వ డివిజన్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని, రోడ్లను, డ్రైయిన్ లను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. 20 రోజుల క్రితం వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణకు వంద రోజుల స్పెషల్ డ్రైవ్ చేపట్టామని అన్నారు. అంతకుముందు మంత్రివర్యులు వరదయ్య నగర్ లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాని ఆదర్శంగా నిలుపాలి





మొదటి పేజీ తరువాయి

గతం కంటే స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో ప్రతి శాఖ, వారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్ మొదలైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు నిర్వహించాలన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇళ్లకు పంపిణి చేసే మొక్కల పెంపకం సైతం అధికారులు పరిశీలించాలని



మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్, వందనం గ్రామంలోని స్వయంభు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంను దర్శించుకున్నారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆశ్వీరాదం ఇచ్చి స్వామివారి శేషవస్త్రం, తీర్థాప్రసాదాలు కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, చింతకాని ఎంపీడివో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వో ని కలిసిన రేషన్ డీలర్స్



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండల నూతన తహసిల్దార్ మణిధర్‌ని జిల్లా అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరరావు, రేషన్ డీలర్స్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ పాయం భద్రయ్య,రజిత , భవాని,వంశీ రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

# ఎల్లాపురంలో విద్యుత్ షాక్ తగిలి తండ్రి కొడుకుల మృతి

మొదటి పేజీ తరువాయి

అయితే ఈ దారుణ సంఘటనలో తండ్రి, కొడుకు అక్కడికక్కడే మృతి చెందగా తల్లి విషమ పరిస్థితుల్లో ఉండటంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషాద ఘటన ఇల్లందు మండలం ఎల్లాపురం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. ఎల్లాపురం గ్రామానికి చెందిన నరసయ్య (56) అనే రైతు ఇంటి రేకుల కింద కరెంటు సర్వీస్ వైర్ లీక్ అయి బట్టలు ఆరవేసే ఐరన్ వైరు కు తగలడంతో కరెంట్ పాస్ అయింది.ఈ విషయం తెలియని రైతు బట్టలు ఆరవేయడంతో ఈ దారుణం జరిగిందని గ్రామస్తులు వివరించారు.వెంటనే చుట్టుపక్కల వాళ్ళు వచ్చి చూడగా తండ్రి కొడుకులు మృతి చెంది తల్లిఎర్రమ్మ ప్రాణాపాస్థితిలో ఉండడంతో ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి...

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు...



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని చుంచుపల్లి తండా కీ చెందిన మాలో సేటియా (56) అనుమానస్పద స్థితిలో మృతి చెంది విఘాతజీవిగా పడి ఉన్న సంఘటన బుధవారం జరిగింది. మృతుడి భార్య సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. తన భర్త సేటియా తరచూ మద్యానికి బానిసై తరచు తాగుతూ తిరుగుతూ కుటుంబ పోషణ కి అవసరం లేకుండా ఇష్టారాజ్యంగా తిరుగుతూ ఉండేవాడని మద్యం మత్తులో బానోత్ బబ్లీ సింగ్ పొలం ప్రక్కన ఓ గదిలో మృతి చెంది శవమై ఉన్నాడని తెలిపింది . మృతికి గల కారణాలు ఇంకా తెలియల్సి ఉంది. ఈ విషయమై పోలీసులు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు చుచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# పాల్వంచ ఎంఈఓ కార్యాలయంలో పనిచేసే ఎంఐఎస్ కోఆర్డినేటర్‌కు సన్మానం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ మండల రిసోర్స్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంఐఎస్ శ్రావణి అత్యున్నత చదువుల నిమిత్తం విధులకు రాజీనామా చేసిన సందర్భంగా పాల్వంచ మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా శాలువాతో సన్మానించారు. గత రెండేళ్ల క్రితం ఆమె వీధుల్లో జాయిన్ అయ్యి అంకితభావంతో పనిచేసి వెళ్తున్న సందర్భంగా రాజీనామా చేసి వెళుతున్న సందర్భంగా ఎంఆర్ సి స్టాఫ్, సమగ్ర శిక్షా ఉద్యోగులు చిరు సన్మానంతో వీడ్కోలు పలకడం జరిగింది.రెండు సంవత్సరాలుగా అంకితభావంతో పని చేస్తూ పాల్వంచ మండలం నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులకు రిపోర్ట్స్ పంపించడంలో వెనకబడి ఉన్న పాల్వంచ మండలాన్ని ఆమె పట్టుదల, కృషితో అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకురావడంలో తను చేసిన కృషినీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ ఎన్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ సీఆర్పీలు చందు, హాథిరాం, శ్రీనివాస్, ప్రభాకర్, గంగరాజు, కిషన్, అర్జున్, ఐఆర్పీలు దుర్గ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ సస్పెన్షన్

## ఉత్తర్వులు జారీ చేసిన మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** భార్యాభర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందుకు గాను ఇల్లందు ఎస్ హెచ్ ఓ బత్తుల సత్యనారాయణ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. పోలీసు అధికారులు కానీ, సిబ్బంది గానీ ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేస్తే మర్యాదగా ప్రవర్తించాలని, లేనియెడల అతిక్రమించి ప్రవర్తిస్తే శాఖపరమైన విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలను తీసుకోనవల్సి వస్తుందని ఆయన అన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పత్రికలలో వస్తున్న కథనాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

### సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని, డబ్బులు వసూలు చేస్తున్న దళారుల దందాపై ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని భద్రాచలం సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకంలో కొందరు రాజకీయ దళారులు ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని వివిధ పత్రికల్లో వస్తున్న కథనాలపై ప్రభుత్వం అధికారులు స్పందించి తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఒక ప్రకటన విడుదల చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పథకములో లబ్ధిదారులుగా ఎంపిక చేయించి ఇల్లు ఇస్తామని ఇప్పిస్తామని చెప్పి కొందరి వద్ద రూ,1 లక్ష నుండి రూ,2 లక్షల వరకు డబ్బులు వసూలు చేసినట్లుగా ప్రచారం జరుగుతోందన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని, అమాయకుల వద్ద డబ్బులు తీసుకున్న రాజకీయ దళారులు డబ్బులు ఇచ్చినట్లు ఎవరికైనా చెబితే మీ అంతు చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లి వెత్తుతున్నాయి. పాపం ఇల్లు వస్తుందనే ఆశతో నమ్మి అప్పుచేసి డబ్బులు ఇచ్చి మోసపోయిన వారు ఎవరికి చెప్పుకోలేక ఇచ్చిన డబ్బులు తిరిగి రాక "ముందు నుయ్యి... వెనక గొయ్యి" అన్న చందంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు,రాజీవ్ యువ వికాస్ రుణాలు మంజూరులో వీటితోపాటు రేషన్ కార్డు, పింఛన్లు ఇప్పిస్తామని దళారుల చేతివాటం తెలుస్తుంది. తక్షణమే సంబంధిత ప్రభుత్వ అధికారులు దళారుల చేతివాటంపై పూర్తి విచారణ పూర్తి విచారణ చేపట్టాలనికోరుతున్నారు.

## రైతుల మేలు కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### సేద్యంనేడు పండగ అయింది నాడు దండగ

### కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

### గత ప్రభుత్వంలో రైతుబంధు అరకొరే

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్



**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) -** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే వ్యవసాయం అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ స్పష్టం చేశారు. పదేండ్ల కెసిఆర్ పాలనలో దండగైన వ్యవసాయం ఏడాదిన్నర రేవంత్ పాలనలో వ్యవసాయం పండుగ అయిందని, పదేండ్ల కెసిఆర్ పాలనపై ఆయన విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల కోసం ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ కూడా ఆలోచన చేయలేదన్నారు. కాంగ్రెస్ కు రైతులతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. రైతు సంక్షేమం కోసం రుణమాఫీ, మద్దతు ధర, రైతు భరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ వంటి పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. రైతు భరోసా కింద 67.01 లక్షల మందికి 9 రోజుల్లోనే రూ.9 వేలకోట్లు జమ జరిగిందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా1034 వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాల ద్వారా రైతులకు సేద్యంపై అవగాహన కల్పిస్తుంది ప్రభుత్వం అన్నారు. అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులను కూడా ఆదుకుంటుందని స్పష్టంచేశారు. రైతులు సాగు చేసుకునేందుకు ఈ దేశంలో బహుళార్థక సార్థక ప్రాజెక్టులు నిర్మించింది కాంగ్రెస్ మాత్రమేనని గుర్తు చేశారు. రెట్టింపు దిగుబడులకు హరిత విప్లవం వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనన్నారు. నేడు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన సందర్భమని హర్షం వ్యక్తం చేశారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి రూ 12వేలు చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని అన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ రైతు బంధు పేరిట అరకొర నిధులు జమచేసి వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీకే రుణాలు, డ్రిప్పు, స్ప్రింకర్ల మద్దతు ధర, పంట నష్టపరిహారం వంటివి నిలిపివేశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేపట్టడం,రైతు భరోసా ఇస్తూ కూడా డ్రిప్పు,స్ప్రింకర్లను అందించడం, రైతులకు ఆధునిక యంత్ర పరికరాలు పంపిణీ, రైతుల పండుగకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,ప్రతిపక్ష నాయకులు ఆశీర్వదించాలి తప్ప దుష్ప్రచారం చేయడము విడ్డూరంగా ఉందని, ఇకనైనా వాస్తవ వాస్తవాలను మాట్లాడకుండ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని, ఆయన హెచ్చరించారు. రైతుల పట్ల బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, వాళ్లు రైతుబంధు పేరిటమాటలు చెప్పినా, నిధులు అందించలేదని విమర్శించారు. తమ సంకల్ప బలానికి ఇంతకంటేనిదర్శనము ఏముందన్నారు. ప్రజా,రైతు సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయుడు మందలించాడని విద్యార్థి "ఆత్మహత్యాయత్నం"

### మనస్థాపంతో ఎలుకల మందు తాగిన విద్యార్థి...

### పరిస్థితి విషమం.. హైదరాబాద్ చికిత్సకు తరలింపు.....

### లెక్కలు సరిగా చేయలేదని టీచర్ కొట్టడంతో...




**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** ఉపాధ్యాయుడు మందలించాడని మనస్థాపానికి గురైన పదో తరగతి విద్యార్థి ఎలకల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన చుంచుపల్లి మండల విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రాంనగర్ ప్రాంతంలోని ఎస్ఆర్‌డిజి స్కూల్లో బుధవారం జరిగింది. ఇందుకు సంబంధించి ప్రిన్సిపాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సర్వారం. ఉప్పరిగుడం గ్రామానికి చెందిన పంచాయతీ బానోత్ భరత్ 16 సంవత్సరాలు..ఎస్ఆర్‌డిజి పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్నాడు. గత రెండు రోజుల క్రితం లెక్కలు మాస్టారు లెక్కలు నువ్వు చేయకుండా వేరే ఎవరితోనో హోంవర్కును చేయించావని కొట్టడంతో మనస్థాపానికి గురైన భరత్ బుధవారం ఉదయం తన స్వగ్రామంలోనే ఎలకనుమందుని కొనుగోలు చేసి వాటర్ బాటిల్ లో కలుపుకొని బస్సు ఏకే క్రమంలో తాగినాడు. బస్సులోనే వాంతులు చేయడంతో బస్సు డ్రైవరు గమనించి ఏమైందని అడగగా మాస్టర్ కొట్టాడని మనస్థాపానికి ఎలకల మందు తాగానని చెప్పడంతో ఆ విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపల్ కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు . మెరుగైన వైద్యం కోసము హైదరాబాద్ తరలించారు. ఈ సంఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో పాఠశాల యాజమాన్యం పై ఫిర్యాదు చేశారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుడు బొల్లం కనకయ్య మృతి

### నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, దిండిగల రాజేందర్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు బొల్లం కనకయ్య గత కొద్దిరోజులుగా ఆరోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హ ర్సింగ్ నాయక్, పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగల రాజేందర్ పార్టీ శ్రేణులు జెకె కాలనీలోని కనకయ్య స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలక సభ్యులుగా ఉంటూ కనకయ్య చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కనకయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. నివాళులర్పించి సంతాపం తెలియజేసిన వారిలో ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు, మండలం మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర్ భావు సింగ్ నాయక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్,పార్టీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, బి నియోజకవర్గ సోషల్ మీడియా, యువజన విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్,మరియు పట్టణ నాయకులు నారపాక వసంతరావు,ఎస్ కే సర్దార్ పాషా, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు కొడగండ్ల నారాయణమ్మ, మండల యువజన నాయకులు, సోషల్ మీడియా విభాగం నీలం రాజశేఖర్, భూక్య సురేష్, మునిగంటి శివ,నెమలి నిఖిల్, కొండు రవికాంత్, వార రమేష, లలిత్ కుమార్ పాసి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించింది

### జాబితాపై విచారణ జరిపి నిరుపేదలకు న్యాయం చేయాలి

### సిపిఐ ఆధ్వర్యంలో తాహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

### సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం జరిగిందని సిపిఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై తక్షణమే విచారణ జరిపి నిరుపేదలకు న్యాయం చేయాలని కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శక లోపించిందన్నారు. అర్హుల గుర్తింపులో రాజకీయ జోక్యంతో అసలైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పథకాన్ని అనర్హులను అర్హుల జాబితాలో చేర్చి పేదవారిని ఈ పథకానికి దూరం చేసారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అధికారులు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ నిజమైన నిరుపేదలకు అన్యాయం చేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తయినా.. నేటి వరకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, అర్హులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డు లేకపోవడంతో పలు ప్రభుత్వ పథకాలకు ప్రజలు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే అర్హులకు కొత్త రేషన్ కార్డులను మంజూరు చెయ్యాలని డిమాండ్ చేసారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెన్షన్ ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ అందక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాహాశీల్దార్ టి శ్రీనివాస్‌కు అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా,సీపీఐ నాయకులు గుండె పిన్ని మధుసూదన్ రావు,యాస రోశయ్య,ఎస్కె చాంద్ పాషా,గుడిమెట్ల సీతయ్య,చెరుకుమల్లి రామకృష్ణ,రాజేశ్వరరావు,కంచర్ల రాఘవేంద్రరావు,కల్తీ కృష్ణయ్య,అనుమల అశోక్,కొండ వీరయ్య,కొమ్ము రాంబాబు,ఎస్కె బుడేన్, గార్లపాటి శివకృష్ణ, బరగడ రమేష్, పసుపులేటి పవన్, కిరణ్, సాయి, బబ్లు, సందీప్, పద్మాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే





**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలో మందలపల్లి గ్రామం లోని బైబిల్ మిషన్ చర్చ్ ప్రార్థనా మందిరంలో జరిగిన ఫాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో సంఘస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారే అదినారాయణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా అయన ఫెలోషిప్ సమావేశంలో క్రైస్తవుల ఐక్యత ఆధ్యాత్మిక సేవల ప్రాధాన్యత గురించి ప్రసంగించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తనద్వారా చక్కని సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్,పర్వతనేని ప్రసాద్ ,చిన్నశెట్టి యుగంధర్,పగడాల రాంబాబు,చిన్నశెట్టి చిట్టిబాబు, మాజీ సర్పంచ్ మడకం రాజేష్, దమ్మపేట ఎస్ ఐ బాల స్వామి, ఫాస్టర్స్ సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అవమానపరిచింది ఇందిరా గాంధీ

## బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** భారత రాజ్యాంగాన్ని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అవమానపరచారని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం యువ మోర్చా ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండలంలోని పులిపాటి ప్రసాద్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో బైరెడ్డి మాట్లాడుతూ 1975 సంవత్సరంలో జూన్ 25వ తారీఖున ఎమర్జెన్సీ విధించారని గుర్తు చేసారు. రాజకీయ నాయకులను, కార్యకర్తలను, పాత్రికేయులను నిర్బంధించి పత్రిక స్వేచ్ఛను హరించారన్నారు. అదేవిధంగా పౌరుల ప్రాథమిక హక్కులను నిలిపివేయడం జరిగిందన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశ ద్రోహాన్ని పాల్పడిందని ఎందరో జీవితాలను బలిగొన్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, రెడ్డెం నవీన్ కుమార్, నల్లవెల్లి కవిత, అరుణ, కళావతి, పవన్ కళ్యాణ్, వినోద్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 6వ బెటాలియన్ ను సందర్శించిన బెటాలియన్స్ డిఐజి సన్నీ





**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలో ఛాతకొండలోని 6వ బెటాలియన్‌ను బెటాలియన్స్ డిఐజి సి.సన్నీ అనువల్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా బుధవారం సందర్శిం చారు. బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి వారికి గౌరవ వందనంగా మైదానములో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి బెటాలియన్ పోలీసు విధి, విధానాల గురించి వివరించారు. తదనంతరం పర్యా వరణాన్ని పరిరక్షించుట కోసం మొక్కలు నాటారు. అనంతరం బెటాలియన్ ఆఫీసు రికార్డ్స్ తనిఖీ చేసి, అనంతరం శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్‌లు డి.శ్రీనివాసరావు, హెచ్ అబ్దుల్ రషీద్,ఆర్.ఐ లు, ఆర్ఎస్ఐ లు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుంది





**డి.ఈ.ఈ.టి నమోదుకు చర్యలు చేపట్టాలి**

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవుత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి టీజీ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావే శాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలు ఉంటే త్వరితగతిన స్థాపనకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా టీజీ ఐపాస్, టీప్రైడ్, పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు, డిఆర్డిఏ ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీజీ ఐపాస్ కింద పరిశ్రమలకు కావలసిన వివిధ రకాల అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి సురక్ష బీమా వయోజన, జీవనజ్యోతి బీమా యోజన పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకల తయారీ తో షెడ్యూల్ నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ,మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వారికి ఏ రంగంలో శిక్షణ అవసరము తెలుసుకొని ఆ రంగంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయతీలలో బయోచార్, ఏబిసిడి డ్రైవ్ లు పై అవగాహన కల్పించాలన్నారు. ఐటిఐ లు, పాలిటెక్నిక్ కళాశాలలు, నవ లిమిటెడ్ వారు సమన్వయంతో ఉపాధి హామీ పథకం ద్వారా మట్టి ఇటుకలతో వర్క్ షెడ్లు నిర్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ వారు జిల్లాలోని ఐటిఐ విద్యను చదువుతున్న విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. స్కిల్ సెంటర్ ల ద్వారా జిల్లా వ్యాప్తంగా యువతకు వ్యవసాయ రంగ పరిశ్రమల పై శిక్షణా తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డి.ఈ.ఈ.టి) ఈ యాప్‌లో నమోదు అవ్వడం ద్వారా విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలను అర్హత ప్రకారం ప్రైవేటు రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ ఉపాధి కోర్సులను చదివిన విద్యార్థులు డిఈఈటిలో నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. విద్యార్థులందరూ దీనిలో నమోదు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య, ఎల్‌డి ఎం రామ్ రెడ్డి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖ ఏడి రమేష్, మైనింగ్ ఏడి దినేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో గిరిజనుల కల నెరవేరింది

**రూ 3 కోట్లతో లోతు వాగు బ్రిడ్జి ప్రారంభం**

**రూ 78 లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభం**

**పలుఅభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** ఏజెన్సీ గ్రామాలలో తుమ్మలచెరువు పంచాయతీ పరిధిలో రూ 3 కోట్లతో లోతు వాగు బ్రిడ్జి, రూ 78 లక్షలతో సీసీ రోడ్లు ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా మారుమూల ఏజెన్సీ గ్రామాలు అయినటువంటి గొందిగూడెం, తుమ్మలచెరువు, వెంకటాపురం, మామిళ్ళ వాయి, అనేక గిరిజన గ్రామాలకు రహదారులు లేక వాగులు పొంగి ప్రవహిస్తున్న సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనతి కాలంలోనే మంజూరైనటువంటి రెండు బ్రిడ్జ్ లకు సుమారు ఏడు కోట్ల రూపాయలు నిధులను వెచ్చించి నిర్మాణం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికాకముందే ఏజెన్సీ నాన్ ఏజెన్సీ ప్రాంతాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, ఇందిరమ్మ ఇల్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించమని, ప్రజా సమస్యల పట్ల మరింత దృష్టి సాధించి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు అయినా, సంక్షేమ పథకాలు, కొన్ని సమస్యలపై ప్రజలు నేరుగా వచ్చి ప్రజాభవన్ కార్యాలయంలో తనదిష్టికి తీసుకొస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మణి ధర్ , ఆర్ అండ్ బి,, ఎంపీడీవో, శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల వ్యాపారి వెంకటరమణారెడ్డి మృతి

**బ్రిక్స్ యూనియన్ సంతాపం**



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన సురకంటి వెంకటరమణారెడ్డి ఇటుక బట్టీల వ్యాపారి ఇటీవల అనారోగ్య కారణంతో అకాలంగా మృతి చెందాడు. బుధవారం ఇటుక బట్టీల యూనియన్ సభ్యులు ఈరోజు బ్రిక్స్ కార్యాలయంలో బుధవారం సంతాప సభ ఏర్పాటు చేసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వెంకటరమణారెడ్డి తో ఉన్న అనుబంధాన్ని సేవ భావాన్ని ఆయన జ్ఞాపకాలని గుర్తు చేసుకుని పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బ్రిక్స్ యూనియన్ అధ్యక్షులు మర్రి మల్లారెడ్డి,గౌరవ అధ్యక్షులు తలపనేని కొండలరావు బ్రిక్స్ యూనియన్ సభ్యులు ఆకిటి రవీందర్‌రెడ్డి, గుర్రం రవి, బద్దం వెంకటరెడ్డి, ముద్దం సైదిరెడ్డి, సాదినేని నాగేశ్వరరావు వడ్డేంపూడి రాము, చిగురుపాటి ప్రసాద్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-ఫైన్ హైస్కూల్ లో యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు**
**- బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**




విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న అన్నారు. బుధవారం బోనకల్ లోని స్థానిక ఫైన్ హైస్కూల్ లో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విచ్చలవిడిగా వాడుతున్న మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వాడకం అరికట్టడానికి మనమంతా కృషి చేయాలన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారరాదని, మత్తుపదార్థాలకు అలవాటు కావడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని చివరకు ప్రాణాంతకం అవుతాయని తెలిపారు. ఫైన్ హై స్కూల్ కరస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు అలవాటు చేసుకోవద్దని వాటిని సేవించడం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైన్ హై స్కూల్ నిర్వాహకులు షేక్ లాల్ మియా, షేక్ సిరి ఫర్హద్, ప్రిన్సిపాల్ శ్వేత, డైరెక్టర్ పుచ్చకాయల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన నిర్మూలనపై డ్రాయింగ్ కాంపిటీషన్...

**-డ్రాయింగ్ కాంపిటీషన్ మొదటి బహుమతి రెండో బహుమతి గెలిచిన వారికి బహుమతులు అందజేసిన..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి జూన్ 25)సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు.. మాట్లాడుతూ... బుధవారం మోడల్ స్కూల్ కారేపల్లి పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై డ్రాయింగ్ కాంపిటేషన్ వ్యాసరచన పోటీలు సింగరేణి సిఐ,ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది .సింగరేణి మండలం గల ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు.హాజరైన విద్యార్థులందరికీ వ్యాసరచన పోటీ డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది.వీరిలో డ్రాయింగ్ కాంపిటేషన్లో మొదటి బహుమతి బి పుష్పాంజలి కేజీబీవీ సింగరేణి,ద్వితీయ బహుమతి పి సంతోష్ తెలంగాణ మోడల్ స్కూల్ , తృతీయ బహుమతి ఆలయ నిర్మల హై స్కూల్ అదేవిధంగా,వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి వర్షిని తెలంగాణ మోడల్ స్కూల్,ద్వితీయ బహుమతి యోగేశ్వరి,తృతీయ బహుమతి దీప్తి జెడిపివి మాదారం వీరిని విజేతగా ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్,భాస్కరరావు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్,మోడల్ స్కూల్ పాఠశాల సిబ్బంది ఆయా పాఠశాల నుంచి వచ్చినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి..మేరుగు రమణ

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**




మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుదవారం సర్వే నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక వైద్యాధికారి శారద,రజినీ తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రంలో రోగులకు కల్పించే సౌకర్యాలు పరిసర ప్రాంతాలను ఐద్వా బృందంతో పరిశీలించారు.అనంతరం రమణ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులను నియామించి ఏఎన్ఎం ఇతర పోస్ట్ లు సరిపడా భర్తీ చేయకపోవటం వల్ల రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

నియోజకవర్గంలో అతి పెద్ద మండలం కొణిజర్ల కావడంతో రోగుల రద్దీ దగ్గట్టు అనుకున్నంత మేరకు వైద్యం అందకపోవడం విచారకరమన్నారు.ప్రస్తుతం 6 పడకాలు ఉన్నదానిని వెంటనే 50 పడకాల ఆస్పత్రిగా మార్చి 24/7 వైద్యం మండల ప్రజలకు అందేలా చూడాలనీ డి చేసారు.వర్షాకాల సీజనల్ గా వచ్చే రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ,అవసరం వున్న దగ్గర క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.గత కొన్నేళ్లుగా పరిష్కరించని ఏఎన్ఎం,ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి విజయ మండల అధ్యక్షురాలు కూమారి సీనియర్ నాయకురాలు పద్మినితిలకం, బొలమాల సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# నీలాద్రీశ్వరునికి ప్రత్యేక పూజలు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం, శ్రీ నీలాద్రీశ్వర స్వామి దేవస్థానం, నీలాద్రి విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం జేష్ఠ మాసం కృష్ణపక్షం. అమావాస్య తిథి బుధవారం సందర్భంగా శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడకు చెందిన అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ వారు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి 11 రకముల ఇత్తడి హారతులు దేవాలయమునకు విరాళముగా సమర్పించారు. భక్తులు స్వామి వారిని అమ్మవారి దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. రజిని కుమారి స్వామివారి ప్రత్యేక పూజలను పర్యవేక్షించారు.

# నూతన మేనేజర్ కళ్యాణ్ రామ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ సభ్యులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కు మేనేజర్ ( ఆపరేషన్స్ ) కళ్యాణ్ రామ్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు మర్యాదపూర్వకంగా కలిసి ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన ఉత్పత్తి , ఉత్పాదకత లక్ష్యాల సాధనలో ప్రత్యేక గుర్తింపు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నత స్థాయి అధికారుల మన్ననలు సంపాదించాలని వారు ఆకాంక్షించారు. గని ప్రగతి కోసం క్రమశిక్షణ , పట్టుదల , అంకితభావం ప్రదర్శిస్తూ సంస్థ అభ్యున్నతి కోసం పనిచేసే కార్మికులపై ప్రేమాభిమానాలు చాటుతూ వారిని మరింత ప్రోత్సహించి కార్మిక వర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని , ప్రమాద రహిత గనిగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐ వి రెడ్డి , మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్ , నాయకులు తిరుమలరావు , రాము , నాగేందర్ , కిషన్ రావు , కొమురయ్య , రమేష్ , శ్రీనివాసరావు , నరేందర్ , గుమ్మడి వెంకటేశ్వర్లు , గాలి వెంకటేశ్వర్లు , లింగమూర్తి అశోక్ , షఠక్ బాబు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనపై పాఠశాల విద్యార్థులు ఏర్పా టు చేసిన పెయింటింగులను కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు. జీవితంలో ఉన్న త శిఖరాలను అందుకోవాలని సూచించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ సమాజంలో రోజు రోజుకు యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై బంగారు జీవితాలను ఆగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని పోలీస్ వారికి ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని సూచించారు. జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఏ. శైల మాట్లాడుతూమాదకద్రవ్యాలు సేవించడం వలన వ్యక్తులు తమ భావోద్వేగాలపైన నియంత్రణ కోల్పోతారని తద్వారా చదువు పైన ధ్యాస ఉండదని, ఫలితంగా వారు చదువులో వెనుకబడటమే కాక తమ సమవయస్కుల తో అనేక ఇబ్బందులకు గురవుతారని చెప్పారు దీనివలన ప్రధానంగా నాడీ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, జీర్ణ వ్యవస్థ, రక్తప్రసరణ వ్యవస్థ, మరియు విసర్జన వ్యవస్థలు ప్రధానంగా దెబ్బతినడం వల్ల చిన్న వయసులోనే అనేక వ్యాధులకు గురై నపుంసకత్వాన్ని పొందుతారని తద్వారా చేజేతుల తమ జీవితాన్ని కోల్పోతారని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**-సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి**

**-ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో అవసరమైన విద్యుత్ లైన్లు వేసేందుకు నిధులు చెల్లించామని, స్థానిక అధికారులు దగ్గరుండి సరిగ్గా పని చేయించుకోవాలని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 6వ డివిజన్ లో ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వానలు రాకముందే పూర్తి చేయాలని, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని డివిజన్ లలో అమలు చేయాలని, వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అధిక శ్రద్ధతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. నగరంలో పెండింగ్ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వర్షాకాలం ముగిసిన తర్వాత వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంచడం బాధ్యతగా చేయాలని, ఖాళీ స్థలంలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకొని పోకుండా చూడాలని, ప్రైవేట్ ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, గ్రౌండ్ లెవెలింగ్ వంటి పనులు చేపట్టాలని భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నా రు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ డివిజన్ లో అంతర్గత రోడ్లు, డ్రైయిన్ నాణ్యతతో నిర్మించుకోవాలని అన్నారు. మన ఇంటి ముందు చెత్త వేయవద్దని, కార్పోరేషన్ అధికారులకు సహకరించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని అన్నారు.నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 580 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్డు విస్తరణ పనులు, పేయింటింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణ కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశామని అన్నారు. నగరంలో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం. ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట సహకారం

**-బ్యాంకులను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**- ప్రభుత్వ లక్ష్యాలను, రైతు శ్రేయస్సుకు పని చేయాలి**

**-జోరు వానలో తగ్గని, తుమ్మల అభిమానుల జోరు**

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**







వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో పర్యటించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన బ్రాంచిలను మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు బుధ వారం ప్రారంభించారు.ఈ సందర్భ ంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లా డుతూలి రైతుల అభివృ ద్ధికి బ్యాంకులు సంపూర్ణ సహకారం అంది ంచాలని అన్నారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడే విధంగా వ్యవసాయ టర్మ్ రుణాలు, వ్యవసాయ సంబంధిత రం గాల అభివృద్ధికి రుణాలను నిర్దేశిం చుకున్న లక్ష్యాల ప్రకారం పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సహకార బ్యాంక్ బ్రాంచీలు స్థానిక రైతాంగానికి మేలు చేసే విధంగా పనిచేయాలని సూచించారు.. ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, పంట బోనస్, పంట నష్ట పరిహారం వంటి వివిధ కార్యక్రమాలను రైతులకు సకాలంలో అంద చేయాలని అన్నారు. ప్రారంభోత్సవ సమయంలో భారీ వర్షం వచ్చేటప్పటికి, రైతులు, తుమ్మల అభిమానులు పెద్ద ఎత్తున తరలు వచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారుఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద డి సి సి బి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి హెల్ది జగన్మోహన్రావు మొహమ్మద్ పైజుధీన్ పుచ్చకాయల సోమిరెడ్డి కాసర చంద్రశేఖర్ రెడ్డి బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసిబి డిజిఎం వేణుగోపాల్ రావు, సర్వేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ఎక్సైజ్. సి.ఐ.

**-అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ సి.ఐ జంపాల రామ్మూర్తితో సూర్య ఆర్సి ఇన్చార్జి ముఖాముఖి**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**




యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడితే బంగారు భవిష్యత్తో పాటు దేశ భవిష్యత్ కూడా నాశనమవుతుందని మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామమూర్తి అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సూర్య ఆర్సి ఇన్చార్జి తో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. మాదకద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా, రవాణా చేసిన చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవిత కాలం సుఖసంతోషాలతో ఆనందంగా గడుపుతారన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహిం చుకుంటే జీవితమంతా కష్టాలు, శ్రమతో గడపాల్సి ఉంటుందన్నారు.

**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణములో యువత పాత్ర**

మాదకద్రవ్యాలు లేని సమాజాల నిర్మాణానికి ప్రభుత్వాలు కుటుంబాలు వ్యక్తులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం రోజున ప్రతిజ్ఞ పూని మాదిగ ద్రవ్యాలు వాడే వారి, రవాణా చేసే వారి తెలిసినట్లయితే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.

**మాదకద్రవ్యాల అణిచివేతలో ఎవరి పాత్ర ఎంత?**

మాదక ద్రవ్య దుర్వినియోగాన్ని నియంత్రించే చర్యల కోసం పోలీసులు ఎల్లవేళలా చర్యలు తీసుకుంటూనే ఉంది, ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఎప్పటికప్పుడు మాదక ద్రవ్య సరఫరాదారులు కొత్త ఎత్తుగడలతో సమాజంలోకి వాటిని తీసుకువస్తూనే వున్నారు. వాటిని కట్టడి చేయడానికి విద్యార్థులు, యువత సైతం పోలీసులకు సహకారం అందించాలని సూచించారు. ఇంటితోపాటు మన చుట్టూ జరుగుతున్న వ్యవహారాలను యువత గుర్తించాలన్నారు. మన చుట్టూ ఏదైనా తప్పులు జరిగితే వెంటనే పోలీసుల దృష్టికితీసుకురావాలి సమాజంలో యువతను వ్యసనాల నుంచి రక్షించే దిశగా విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు కలిసికట్టుగా పని చేయాలని, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**యువతకు మీరిచ్చే సందేశం**

భవిష్యత్లో ఉన్నత శిఖరాలు అధిరోహించా ల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని గంజాయి వంటి మాదకద్రవ్యాలను సేవించిన, కల్గి ఉన్నా చట్ట ప్రకారం కోర్టు శిక్ష విధిస్తుందని తెలిపారు.ఈ భయంకరమైన వ్యసనాల నుండి ప్రజలను కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

దీని ప్రభావం కుటుంబాల మీద, సమాజం మీద పడుతోందని, అందుకే అందరూ చైతన్యంతో డ్రగ్స్ నిర్మూలనకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

# సీసం గోలీల టోర్నమెంట్ ను ప్రారంభించిన:-వైరా ఎస్సై రామారావు



**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

గోలీలాట పేరు చదవగానే చిన్నతనంలో ప్రతి ఒక్కరు ఆడుకునే సందర్భం గుర్తొస్తుంది.స్కూల్ నుంచి ఇంటికి రాగానే స్నేహితులతో సరదాగా ఆడుకునే సాంప్రదాయ ఆట ఇది. ప్రస్తుతం ఈ కాలం పిల్లలకు వీటి గురించి ఏమాత్రం తెలియదు. ఇప్పుడు అందరూ మొబైల్ ఫోన్ అంటూ డిజిటల్ గేమ్స్ మాత్రమే ఆడుతున్నారు. అయితే తిరిగి ఆ సాంప్రదాయ ఆటకు జీవం పోసేందుకు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మండల పరిధిలోని అష్టగుర్తి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు.బుధవారం గ్రామంలో సీసం గోలీల టోర్నమెంట్ను ఏర్పాటు చేసి వైరా ఎస్సై పి.రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విధంగానైనా మన సాంప్రదాయ ఆటలకు గుర్తింపు లభిస్తుందని,ఈ ఆటలు కేవలం వినోదాన్నే కాదు,శారీరక దృఢత్వం ఇస్తాయని విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుతాయని అన్నారు. బాల్య స్నేహితులు మాట్లాడుతూ చిన్నప్పుడు ఆడుకున్న ఆటలు ఉనికిని కోల్పోతున్నాయని వాటిని తిరిగి సమాజంలోకి తీసుకురావాలని మా ప్రయత్నమని అందుకే గ్రామంలో సీసం గోలీల టోర్నమెంట్ను ఏర్పాటు చేశామని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-కిచెన్ లో మెనూ ప్రకారం భోజనం శుచికరంగా తయారు చేయాలి, -డ్రగ్స్ (మందుల) కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**








మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్, డయాలసిస్ వార్డు, ఫార్మసీ స్టోర్, జనరల్ వార్డు, కిచెన్ లను తనిఖీ చేసి, ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, ఏ డ్రగ్ స్టాక్ చివరికి వచ్చినా లేఖ రాసి వదిలేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రిలో కిచెన్ విభాగంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన ఆహారం అందించాలని, ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ద్వారా అవసరమైన రోగులకు రెగ్యులర్ గా నిరారణ పరీక్షలు జరపాలని, పరీక్ష ఫలితాలను సకాలంలో అందించాలని అన్నారు. పరీక్షల రిజిష్టరు ను పరిశీలించి, ఏ ఏ పరీక్షలు చేపడుతున్నది, ఫలితాలు ఇస్తున్న వివరాలు పరిశీలించారు.

పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఎటువంటి పరీక్షల నిమిత్తం రాయవద్దని కలెక్టర్ తెలిపారు. సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంప్రసాద్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

# వరద విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-పునరావాస కేంద్రాలను సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి**
**-నీటి వనరుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలి**
**-జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో విపత్తుల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గతంలో ముంపునకు గురైన ప్రతి హ్యాబిటేషన్ ఇంటిలో ప్రజలను మరోసారి వరదలు వస్తే ఎక్కడికి తరలిస్తామనే మైక్రో లెవల్ ప్లానింగ్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా సమీపంలో రిహాబిలిటేషన్ సెంటర్ లను గుర్తించి, అక్కడ అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించాలని, పునరావాస కేంద్రాల సమాచారం ముందుగానే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అందించాలని, వరద రాగానే ఆ కేంద్రాలకు వెళ్లేలా ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూమ్ వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదు నమోదు చేసుకొని సత్వరమే పరిష్కరించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వరదల గురించి ముందుగానే మనకు సమాచారం అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఉన్న నీటి వనరులను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో, నీటి వనరులకు సమీప ప్రాంతాల్లో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు అందుబాటులో ఉంచాలని, గజ ఈతగాళ్ళ ను పంపే విధంగా జాబితా సిద్ధం చేసి పెట్టుకోవాలని అన్నారు. 300 మంది ఆపద మిత్రల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రణాళిక తయారు చేయాలని, విపత్తుల నిర్వహణ కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలను స్థానికంగా అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల నిర్వహణ, అక్కడ ప్రజలకు అవసరమైన ఆహార సరఫరా, మెడికల్ క్యాంపు ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణకు మున్సిపల్, స్థానిక సంస్థల ద్వారా ప్లానింగ్ చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలో ఉన్న మున్సిపాల్టీలలో వాటర్ లాగింగ్ లేకుండా అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. వరదల సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితుల సమాచారం అధికారుల నుంచి వెంటనే తనకు అందాలని కలెక్టర్ ఆదేశించారు. లిపోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ముందు జాగ్రత్త చర్యలు చాలా అవసరమని అన్నారు. లో తట్టు ప్రాంతాల స్థానిక నాయకులతో సమన్వయంతో ఉండాలని, ప్రజలలో అనవసర ఆందోళన సృష్టించవద్దని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లోనీ రోడ్డు గుంతలు పూడ్చివేయాలని అన్నారు. లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో పునరావాస కేంద్రాలలో ప్రజలను తరలించినప్పుడు వారికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు ముందస్తుగా జిప్ కవర్లు పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో భద్రపర్చుకొనేటట్లు తెలియజేయాలని అన్నారు. ప్రతి మండలంలో గజ ఈతగాళ్ళ జాబితా సిద్ధం చేసి పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# టిబి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి...

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -25:**







టిబి రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ కైకొండాయిగూడెం లో ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 2025 నాటికి దేశాన్ని టి.బి. రహితంగా మార్చాలనే లక్ష్యంతో "టి.బి. ముక్త్ భారత్ అభియాన్" ప్రారంభించిందన్నారు. ఈ అభియాన్‌లో భాగంగా ప్రతి టి.బి. బాధితుడిని గుర్తించి, వారికి సరైన వైద్యం, పోషకా హారం, మద్దతు అందిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం టి.బి. రోగుల కోసం "నిక్షయ్ పోషణ యోజన" పేరిట నెలకు 500 రూపాయల పోషకాహార భత్యాన్ని అందిస్తోందని, అలాగే అన్ని ప్రభుత్వ ఆసు పత్రులలో ఉచితంగా పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నా యన్నారు. "నిక్షయ్ పోర్టల్" ద్వారా టి.బి. రోగుల రిజిస్ట్రేషన్, ఫాలో అప్ నిర్వహిం చబడుతోందని అదనపు కలెక్టర్ తెలిపారు. టి.బి. వ్యాధి నివారణకు సమాజం కూడా భాగస్వామ్యం కావాలని, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్ష చేయించుకో వాలని అదనపు కలెక్టర్ అన్నారు. టి.బి. బాధితులను వివక్షతో చూడకూడదని, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మద్దతు ఇవ్వాలని, వారు మందులు పూర్తిగా తీసుకునేలా చేయడం అత్యంత అవసరమని అన్నారు. టి.బి. పూర్తిగా నయమయ్యే వ్యాధని, దీనికి సరైన సమయంలో గుర్తింపు, నిరంతర వైద్యం అవసరమని, మనం ప్రతి ఒక్కరం జాగ్రత్తగా ఉండటం ద్వారా టి.బి. వ్యాధిని నివారించగలమని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, గ్రానైట్ అసోసియేషన్ బాధ్యులు, పాల్గొన్నారు.

# 1962 పశు వైద్య సిబ్బందికి అందని 6 నెలల వేతనాలు

## -ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న
## -వైద్య సిబ్బంది కుటుంబాలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**




తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో మూగజీవాలకు సేవలందిస్తున్న 1962 వైద్య సిబ్బందికి 6 నెలలుగా వేతనాలు అందక అనేక అవస్థలు పడుతున్నారు.వేతనాలు రాక కుటుంబాలు గడవలేని పరిస్థితి నెలకొంది.దింతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశు వైద్య సిబ్బంది మారుమూల గ్రామాలకు వెళ్లి మూగజీవాలకు వైద్య సేవలు అందిస్తున్న వారి పట్ల స్పందించి వేతనాలు అంది విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.1962 అంబులెన్స్ పశు సంచార వాహన సిబ్బందికి తక్షణమే వేతనాలు విడుదల చేసి వారి కుటుంబాలకు బాసటగా నిలవాలని కోరుతున్నారు. వైద్య సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు అందకపోవడంతో కనీస అవసరాలకు అప్పు చేసి తిరిగి కట్టలేక వడ్డీలు పెరిగి తీవ్ర వేదనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పిల్లల చదువులు కొరకు,ఇతర అవసరాలకు వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.ఏం చేయాలో అర్థం కాని అయోమయ స్థితిలో తమ కుటుంబాలు ఉన్నాయని,ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల రైతుల పంటపొలాల్లోకి వెళ్లి మూగజీవాలకు సేవలందిస్తున్న తమ సేవలను గుర్తించి ఆరు నెలల వేతనాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ : టౌన్ ఏసీపీ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని బుధవారం ఖానాపురం హవేలీ పోలీసుల ఆధ్వర్యంలో SFS స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ముఖ్యతిదిగా కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచిం చారు.మత్తు పదార్థాలు అలవాటుపడి యువత మేధాశక్తిని వృథా చేసుకోవద్దని, డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకోవడం దురదృష్టకారమని అన్నారు. దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని గ్రహించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎద`గాలని కోరారు. డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయి స్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ ,స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

## -కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

**ఖమ్మం, టౌన్ సూర్య న్యూస్**



బెస్ట్ అవైలబుల్ స్కీం కింద విడుదల చేయవలసిన రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం న స్థానిక జడ్పీ సెంటర్ లో బెస్ట్ అవైలబుల్ పథకం క్రింద చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులతో జరిగిన సమావేశంలో మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ఎంపిక చేసిన కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహాకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల మంది, గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం 25 వేలమంది ఈ స్కీం క్రింద చదువుకుంటున్నారని, ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 154 కోట్లు చెల్లించకుండా దళిత, గిరిజన విద్యార్థుల చదువులకు పూత పెట్టడం సరైనది కాదని వారు విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది నెలల నుండి, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల చదువులకు నష్టపోతున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గత ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని యాజమాన్యాలు తమ గోడును వెల్లబోసుకుంటున్నారనీ, ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను చెల్లించకపోతే పిల్లల చదువులకు దూరమయ్యే దుస్థితికి దారితీసే ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 154 కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించే విధంగా స్థానిక ముగ్గురు మంత్రులు కృషి చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే ఆందోళన ఉద్యమాలకు బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు దాసరి వెంకన్న, సురేష్, శ్రీకాంత్, నాగమల్లేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక అభినందనలతో.. నందిపాటి మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS) ఖమ్మం జిల్లా కమిటీ.

# డ్రగ్స్‌ను సమూలంగా నివారిద్దాం

## - వన్ టౌన్ ఎస్సై విజయ
## - గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలో వ్యాసరచన పోటీలు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**





గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వన్ టౌన్ ఎస్సై విజయ అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ నివారణ వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపాలంటే విద్యార్థులు కూడా చైతన్య వంతమై ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ జాడ లేకుండా చేయడం కోసం తెలంగాణ పోలీసుశాఖ తీవ్రంగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సమాజం పట్ల బాధ్యతతో విద్యార్థినీ విద్యార్థులు కూడా స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది సంపత్, హారిక, పద్మారావు, నర్సింగ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డిఎల్పిఓ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బుధవారం డిఎల్పిఓ ప్రభాకర్ సందర్శించారు. కార్యాలయంలోని పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం పంచాయతీ అభివృద్ధి పనులను పరిశీలించారు. డంపింగ్ షెడ్, డంపింగ్ యార్డ్, పంచాయతీ నర్సరీని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య గ్రామాల్లో పారిశుధ్యం ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, నర్సరీలో చీడపీడలు ఆశించకుండా మందులను పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ రాజ్ అధికారి షేక్ షాబ్నా, పంచాయతీ కార్యదర్శి షేక్ మదర్ పాషా, పంచాయతీ సిబ్బంది, తదితరులు, ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-**



పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. అనారోగ్యాలకు, ప్రమాదాలకు గురైన ప్రజలు, సీఎం రిలీఫ్ నిధుల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ప్రభుత్వము మంజూరి చేయగా బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు భద్రాచలం ఎమ్మెల్యే బుధవారం పంపిణీ చేశారు.. భద్రాచలం పట్టణానికి చెందిన గురజాల సత్యవతి కి రూ.18 వేల చెక్కు, కామవరపు వెంకట సుబ్రహ్మణ్యం కు రూ.26 వేల చెక్కు వెంకటాపురం మండలానికి చెందిన యమనవెంకటేశ్వరరావు కు రూ.60 వేలు చెక్కు 1 లక్ష రూ,4 వేల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నవాబ్ మండలనాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ల నాటి ఎమర్జెన్సీ అనుభవాలతో నయా ఫాసిజం ప్రమాదాన్ని ఎదుర్కోవాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

50 ఏళ్ల ఎమర్జెన్సీ – నేటి నయా ఫాసిస్టు ప్రమాదం అనే అంశంపై సదస్సు మంగళవారం సిపిఎం సత్తుపల్లి మండల, టౌన్ కమిటీల ఆధ్వర్యంలో రావి వీర వెంకయ్య భవనంలో మోరంపూడి పాండు రంగారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ 1975 జూన్ 25న అర్ధరాత్రి ఆనాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ, కాంగ్రెస్ నాయకత్వంలోని భారత ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించింది. అది 1977 మార్చి 21 వరకు కొనసాగిందన్నారు,21 నెలల పాటు దేశాన్ని జైలుగా, చీకటి రాజ్యంగా మార్చి వేశారు, రెండు లక్షల మందికి పైగా సిపిఎం తో సహా ప్రతిపక్ష పార్టీల నాయకులను, చివరికి కాంగ్రెస్ లోని ఇందిరా గాంధీని వ్యతిరేకించే నాయకులతో సహా జైళ్లలో నిర్బంధించారు, పత్రిక స్వేచ్ఛను, పౌర హక్కులను అణచివేశారు, ఎన్కౌంటర్ల పేరుతో వందలాదిమంది యువకులను పట్టుకొని కాల్చి చంపారు, ఇది భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ, చరిత్రలో చీకటి అధ్యాయం ఆ ఎమర్జెన్సీ ప్రకటించి నేటికి 50 సంవత్సరాలు పూర్తయిందన్నారు. సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నేడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు జరుగుతుందన్నారు, నేటి ఆర్ఎస్ఎస్ సారథ్యంలోని



బిజెపి ప్రభుత్వం నాటి చీకటి రోజులను తలదన్నేలా పాలన చేస్తుంద న్నారు, పౌర హక్కుల, మానవ హక్కుల నాయకులను, జర్నలిస్టులను జైళ్లలో నిర్బంధించిందన్నారు, రాజ్యాంగ వ్యవస్థల దుర్వినియోగం, దేశ సంపద బడా కార్పొరేట్ దోపిడీదారులకు అందగా బిజెపి ప్రభుత్వం ఉంది అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులు నయా ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలని, ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి టౌన్, మండల కార్యదర్శులు కొలిక పోగు సర్వేశ్వరరావు, జాజిరి జ్యోతి, మోరంపూడి వెంకటరావు, పాకలపాటి మల్లికార్జునరావు, బాల బుచ్చయ్య, అయినంపూడి సనందన్ రావు , చెరుకు రత్నకుమారి, పాకలపాటి ఝాన్సీ,పుష్పవల్లి, వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి, భాస్కర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భాగ్యనగర్‌తండా యువకుడు మృతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 25))ఇల్లందు -ఖమ్మం ప్రధాన రహదారి కామేపల్లి మండలం మద్దిగూడెం సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన యువకుడు వాంకుడోత్ సాయి కుమార్(22) మృతి చెందాడు. భాగ్యనగర్‌తండాకు చెందిన మిత్రులు వాంకుడోత్ సాయికుమార్, భూక్యా కుమార్ లు ఖమ్మం వెళ్లి తిరుగివస్తున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్న మోటర్ సైకిల్‌ను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వాంకుడోత్ సాయికుమార్ శరీరం నుజ్జునుజు అయి అక్కడికక్కడే మృతి చెందాడు భూక్యా కుమార్‌కు గాయాలైనాయి.మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బుధవారం భాగ్యనగర్‌తండా తీసుకవచ్చారు. దీనిపై మృతుని తండ్రి రవి కామేపల్లి పోలీసుకు పిర్యాదు చేశారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థల విధ్వంసంను అడ్డుకోవాలి

**-రైతు,కూలీలహక్కులుతిరస్కరణనియంతృత్వం**

**-రబీ సీజన్ ధాన్యం బోనస్ విడుదల చేయాలి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్‌:**



దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థల విధ్వంసం ను అడ్డుకోవాలి అని, రైతు, కూలీల హక్కుల తిరస్కరణ కూడా నియంతృత్వమే అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం గోల్డెన్ పాడ్ గ్రామం లో రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ విధించి ఏభై సంవత్సరాల సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థ కు ఎదురవుతున్న సవాల్ పై జరిగిన సదస్సులో రాంబాబు మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ప్రజల హక్కులను తిరస్కరించడం నియంతృత్వం అన్నారు, ప్రజలకు సరైన ఆహారం, విద్య, వైద్యం అందించకపోవడం కనీసం పార్లమెంటు లో వ్యవసాయ రంగం, ఉపాధి, విద్య, వైద్యం పై విస్తృతమైన చర్చ జరపకుండా దాటవేత వైఖరి కూడా అప్రజాస్వామిక చర్య గా పరిగణించాలి అన్నారు, సాంకేతిక కారణాల వల్ల డబ్బు జమ కానీ రైతులకు రైతు భరోసా అందించాలని కోరారు, రబీ సీజన్లో ధాన్యం బోనస్ ఖమ్మం జిల్లా లో 63 కోట్ల రూపాయలు పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి వెంపటి రాజా, అమ రనేని వెంకటేశ్వరరావు, నల్లమోతు రాజా బాబు, కోణిదెన ధర్మారావు, అమరనేని సాంబశివరావు, చంద్ర వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ మనోహర్ కుమారుడు అభిషేక్, కుమార్తె, స్వేచ్ఛఅమృత, నిఆశీర్వదించిన

**-జర్నలిస్టులు,పురప్రముఖులు**

**వైరాసూర్యమేజర్ న్యూస్‌:**



సంఘసేవ కార్యకర్త జర్నలిస్ట్ నందిగామ మనోహర్" తనయుడు అభిషేక్ పుట్టినరోజు వేడుకలు వైరా బ్రాహ్మణపల్లి బోడేపుడి కాలనీలో ఆయన నివాసం వద్ద ఘనంగా జరిపారు,ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గొరవరపు జగదీష్ మరో జర్నలిస్టు సయ్యద్.అతావుల్లా, ఇజ్జగానిమురళి,ఎమ్మార్పీఎస్ నాయకులునల్లగట్ల బాబు, కన్నె గంటి పెద్ద హుస్సేన్,కార్మిక నాయకుడు దాసరి హరీష్ తదితరులు పాల్గొని మనోహర్ కుమారుడు అభిషేక్ కుమార్తె స్వేచ్ఛఅమృత లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈసంద ర్భంగా మనోహర్, దంపతులకుఅభినందనలు తెలిపారు అనంతరం కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు చిన్నారులను కుటుంబ పెద్దలను ఆశీర్వదిస్తూ ప్రార్థనలు చేశారు మనోహర్,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా అభిషేక్ పుట్టినరోజు వేడుకల్నిజరుపుకున్నారు,

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**-దళిత, గిరిజనల బిడ్డలను విద్య నుంచి దూరం చేయవద్దు...**

**- రాష్ట్రప్రభుత్వం కు విజ్ఞప్తిచేసిన భూక్యా వీరభద్రం**

**వైరాసూర్యమేజర్ న్యూస్‌:**



రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడం తీవ్రమైన అన్యాయమని. ఈ స్కీం ద్వారా కార్పొరేట్ విద్యలో అవకాశం పొందుతున్న దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్‌ని రాష్ట్ర ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టుతోంది. విమర్శించారు.ప్రస్తుతంరాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం క్రింద 6 వేల మంది గిరిజన విద్యార్థులు సహా మొత్తం 25 వేల మంది విద్యార్థులు చదువుతుంటే, ప్రభుత్వం రూ.154 కోట్లు బకాయి చెల్లించకపోవడం వల్ల పాఠశాలలు వసతి, భోజన,సదుపాయాలను నిలిపివేస్తున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్రంగానష్టపోతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ఉన్నా కూడా బకాయిలు విడుదల చేయకపోవడం విద్యను నిర్లక్ష్యం చేయడమే.అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ బకాయిలు తక్షణమే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు %-% తక్షణం జోక్యం చేసుకునిఈసమస్యనుపరిష్కరించానికోరారు .ప్రభుత్వంస్పం దించకపోతే, విద్యా హక్కు కోసం గిరిజన సంఘం తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమాలను అన్ని ప్రజాసంఘాలను రాజకీయ పార్టీలను కలుపుకొని నిర్వహించాల్సి వస్తుంది. దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం మీదే ఉంటు ంది. తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

**-ఏమర్జన్సీకి 50 ఏళ్లు..**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి అధ్యక్షతన మండల పార్టీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు పాల్గొని మాట్లాడుతూ.. 1975 జూన్ 25న అత్యవసర ఎమర్జెన్సీ ప్రకటించడం ద్వారా ఆనాడు కవులను,పత్రికా స్వేచ్ఛ లేకుండా ప్రజా ఉద్యమాలను తొక్కేసే పద్ధతిలో కమ్యూనిస్టు నాయకులను జైలు పాలు చేసిన చరిత్ర చీకటి రోజులు గడప వలసి వచ్చిందని అన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో నయా ఫాసిస్టు విధానాలను, రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాలని అన్నారు. అప్రకటిత ఎమర్జెన్సీ ని అమలు చేస్తున్నారని, రానున్న కాలంలో దీనికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నల్లమల్ల అరుణ ప్రతాప్, తడికమల్ల చిరంజీవి, చలమాల నరసింహారావు, మిట్టపల్లి నాగమణి, చిట్టి మొదుల కృష్ణ, తాండ్ర రాజేశ్వరరావు, నాగేశ్వరి, గుడిమెట్ల బాబు, పోట్రు రాజారావు, అన్నపురెడ్డి లక్ష్మయ్య, చిలిమంత సీతారాములు, మల్లెల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే.. ఏం ఎల్ ఏ రాందాస్

**-కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ఆర్థిక వనరులను అంగుణంగా సంక్షేమ పథకాలు అందిస్తూ పేదలకు అండగా వుండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రంలోని శ్రీరామ కళ్యాణ మండపం వద్ద తహసీల్దార్ నారపోగు అరుణ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ హాజరై కల్యాణలక్ష్మి,షాది ముబారక్ 65 లబ్ధిదారులకు గాను 65,07540 రూ,ముఖ్యమంత్రి సహాయక నిధి 27 మంది లబ్ధిదారులకు గాను 746500రూ విలువ గల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర%శీ%లో వున్న పేద ప్రజలకు ఆర్థిక విధానాలను మార్చాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందని ,కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనతో ముందుకు సాగుతుందని అన్నారు.గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ఖజానాను లూటిచేసి తమ ప్రభుత్వం పై బురదల్లే రాజకీయాలు చేస్తున్నారని,వర్షాకాలం పంటల పెట్టుబడి కోసం రైతు భరోసా అందిస్తే స్థానిక సంస్థల ఎన్నికల కోసం అంటూ బీ అర్ ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ఏ రాష్ట్రం లో అందించని రైతు రుణ మాఫి కేవలం తెలంగాణ ప్రభుత్వం పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు 2లక్షల లోపు మాపిచేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు అదురు పడోద్దని ఆయన తెలిపారు. చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ముందుగా భారత రాజ్యాంగ స్పూర్తిని ప్రభుత్వం అవలంబించాల్సిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం బిజెపి విస్మరిస్తుందని దానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వడ్డే నారాయణరావు అధ్యక్షతన మండల కేంద్రం నుండి శ్రీరామ కళ్యాణ మండపం వరకు ర్యాలీగా వెళుతూ జై బాపు జై భీమ్ జై సవిదాన్ నినాదాలతో ర్యాలీగా వెళ్లారు.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీఓ రోజా రాణి,డిప్యూటీ తహసీల్దార్ రాము అర్ ఐ రమేష్,నరేష్,వెంకట కృష్ణ,మదర్ నియోజక వర్గ నాయకులు మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, చెరుకుమల్లి రవి,ఆత్మకమిటి మాజీ చైర్మన్ కోసూరి శ్రీను, దర్శీ చెన్నారావు,కమటాల రేణుక,మాజీ ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరావు,నరేంద్ర నాయుడు, యూత్ అధ్యక్షులు రెడ్డిబోయిన ముత్తరావు, గుడిపూడి సురేష్,సొసైటి డైరెక్టర్ లు పొట్టపల్లి శ్రీనివాసరావు,రాయల పుల్లయ్య,జిల్లా మహేష్, వినుకొండ రాంబాబు,ధరవత్ శంకర్ నాయక్, కోటేష్ నాయక్ పాల్గొన్నారు.

# బీజేపీ చైతన్య సభలకు సర్వం సిద్ధం

**-నేడు ఖమ్మంలో పర్యటించనున్న ఈటెల రాజేందర్**

**-ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమం అవసరం**

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతటిదో నేటి పరిస్థితుల్లో మరింత స్పష్టమవుతోందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈనెల 26 వ తేదీన ఖమ్మం పట్టణంలోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో జరగబోయే బీజేపీ చైతన్య సభ నేపథ్యంలో మీడియాకు వివరాలు తెలియజేశారు."1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి శరవేగంగా దెబ్బ కొట్టిన ఘోర చీకటి అధ్యాయంగా చరిత్రలో నిలిచిపోయిందని,లక్షల మంది నాయకులను అకారణంగా జైళ్లకు తరలించి,మౌలిక హక్కులు నిలిపివేసి అబద్ధాలను ప్రచారం చేశారన్నారు. అలా కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీపై బీజేపీ చైతన్యం కలిగించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తోందని ఈ క్రమంలోనే నేడు ఖమ్మం పట్టణంలో ఒక చారిత్రక సభ జరుగుతోంది," అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీజేపీ ముఖ్యనేత శ్రీ ఈటెల రాజేందర్ , కేంద్ర మాజీ ఎంపీ శ్రీ అజ్మీరా సీతారాం నాయక్ పాల్గొంటున్నట్లు తెలియ జేశారు. "ఈటెల బహుళ అనుభవం కలిగిన నాయకుడనీ,ఆయన ప్రసంగం ఖమ్మం ప్రజలకు ప్రేరణనిచ్చేలా ఉంటుందనీ బీజేపీ గెలిచిన తర్వాత తెలంగాణలో ప్రజాస్వామ్య వ్యవస్థల పునర్నిర్మాణం ఎలా జరగాలి అనే అంశాలను ఆయన స్పష్టంగా వివరి స్తారు," అని పేర్కొన్నారు.అదే విధ ంగా, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నగరంలోని మినర్వా గ్రాండ్ హో టల్లో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుందనీ, 2.30 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం 3.30 గంటలకు పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ ప్రారంభమ వుతుందని వెల్లడించారు. సభకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు.జిల్లాలోని కార్యకర్తలు, మద్దతుదా రులు, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతిఒక్కరూ ఈ చైతన్య సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పేద ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**- కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కామేపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్,టీడీపి పార్టీలకు చెందిన బోడ శంకర్, బుట్టి సుధాకర్,హత్యూర్ సుమన్, కొర్ర హరి, తేజావత్ కృష్ణ, లకావత్ రామచంద్ర తోట సేతు, అజ్మీర మంగీలాల్ తో పాటు పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది ఈరోజు వారిని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీతోనేఅభివృద్ధి చెందుతుందని, పార్టీ అధికారంలోకి వచ్చి అనతి కాలంలోనే చెప్పిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీ పై అభిమానాలు పొందుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు త్వరలోనే అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరతారని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావ్ సింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఇల్లందు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వరి కోళ్ల సైదులు, మాలోత్ ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు సుమన్ నాయక్, నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, వల్లభనేని అశోక్, శిలాసాగర్ పు నాగేశ్వరరావు, రాందాస్, రాజేష్, శంకర్, పాపియా నాయక్, కొర్ర రాములు, గంగారపు భాను,తంగేనిపల్లి తిరుపతయ్య, మేకల అశోక్, దేవుళ్ళ కోటేశ్వరరావు, దీవెన చంద్రయ్య, కమటం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

**-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ ):**

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద విడుదల చేయవలసిన రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జడ్పీ సెంటర్ లో బెస్ట్ అవైలబుల్ పథకం క్రింద చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులతో జరిగిన సమావేశంలో మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఎంపిక చేసిన కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19వేల మంది, గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం 25 వేలమంది ఈ స్కీం క్రింద చదువుకుంటున్నారని, ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 154 కోట్లు చెల్లించకుండా దళిత, గిరిజన విద్యార్థుల చదువులకు పూత పెట్టడం సరైనది కాదని వారు విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది నెలల నుండి, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల చదువులకు నష్టపోతున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గత ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు కూడా పెట్టలేకపోతున్నామని యాజమాన్యాలు తమ గోడును వెల్లబోసుకుంటు న్నారనీ, ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను చెల్లించకపోతే పిల్లల చదువులకు దూరమయ్యే దుస్థితికి దారితీసే ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయి పడ్డ 154 కోట్ల రూపాయలను తక్షణమే చెల్లించే విధంగా స్థానిక ముగ్గురు మంత్రులు కృషి చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే ఆందోళన ఉద్యమాలకు బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు దాసరి వెంకన్న, సురేష్, శ్రీకాంత్, నాగమల్లేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు సంఖ్య లేకుంటే కష్టమే

**-మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల సంఖ్య పెంచుకోకుంటే..కష్టమేనని మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులకు సమావేశం ను నిర్వహిం చారు. బడిబాట లో విద్యార్థుల సంఖ్య నమోదు లేని పాఠశాలల పై రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే సర్దుబాటు చేయాల్సిన పరిస్థితులు వస్తాయని పేర్కొన్నారు. కావునా బడిబాటలో భాగంగా విద్యార్థుల సంఖ్య ను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చేరిన విద్యార్థులను రెగ్యూలర్ గా వస్తున్నారా లేదా నిత్యం ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రభుత్వం అందించే ఉచిత పుస్తకాలు, ఏకరూప వస్త్రాలు, నాణ్యమైన భోజనం తదితర వాటి గురించి వివరించి తలిదండ్రులను ఒప్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ప్రసాద్,కే వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యుద్ధోన్మాదాన్ని ఖండించండి..

## సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన..



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** అమెరికా అండతో పాలస్తీనా,ఇరాన్లపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తీవ్రంగా ఖండించాలని సిపిఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఇజ్రాయిల్ ఏకపక్షంగా పాలస్తీనా ఇరాన్ దేశాలపై యుద్ధం చేస్తోందని ఈ యుద్ధానికి మద్దతుగా అమెరికా నిలబడడం సరైనది కాదన్నారు. ఇరాన్ అను పరీక్షలు నిర్వహిస్తోందని నెపంతో అమెరికా కూడా యుద్ధంలో పాల్గొనడం అత్యంత హేయమైన చర్యాఅని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి చెబుతున్న పట్టించుకోకుండా యుద్ధం కొనసాగించడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అని అన్నారు. యుద్ధం వల్ల పాలస్తీనాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆహారం దొరకకపోవటం వల్ల ఇసుక తింటున్నామని ఓ పసిపాప సోషల్ మీడియా వేదికగా పేర్కొనడం కలచి వేస్తోందన్నారు. గత అనేక సంవత్సరాలుగా భారతదేశం ఇరాన్ కు అండగా ఉంటూ తన అలీనా విధానంను అమలుపరిచిందని, నేడు కేంద్రంలోని బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపకపోవడం సోచనీయమని అన్నారు. తక్షణమే యుద్ధం ఆపాలని చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా,పట్టణ కార్యదర్శులకు సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, జీవనజ్యోతి, ఏ రత్నం,కుంజా శ్రీనివాస్, నాగరాజు, అజయ్ కుమార్, కనక శ్రీ, చాట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు

## గుండాల సి.ఐ. రవీందర్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** అభివృద్ధిని అడ్డుకుంటున్న నిషేధిత మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని గుండాల సీఐ రవీందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శెట్టిపల్లి, కోటగడ్డ, సజ్జలబోడు, చింతలపాడు గ్రామాలలో గుండాల సీఐ రవీందర్, గుండాల యస్ఐ. సైదా రవూఫ్, కొమరారం యస్.ఐ. నాగుల్ మీరా ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతా మన్నారు. నిషేధిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి కేసుల కు గురికావద్దని హెచ్చరించారు. మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జన జీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ నుంచి ఆపరేషన్ చేయూత ద్వారా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి నిండు జీవితాలను అర్ధంతరం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి గ్రామంలోని యువతకు గుండాల సి. ఐ. రవీందర్, కొమరారం ఎస్సై నాగుల్ మీరా వాలీబాల్ కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల, కొమరారం పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి- మహమ్మద్ సలాం




**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** కార్పొరేషన్ పరిధిలో దీర్ఘకాలికంగా ఉన్న నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. బుధవారం 2టౌన్ ఏరియా ముఖ్యుల సమావేశం గాదె. లక్ష్మీనారాయణ అధ్యక్షతన గురుప్రసాద్ భవన్ లో జరిగింది. ఈసమవేశం లో సలాం మాట్లాడుతూ అధ్వానం గా ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను, రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని, చుక్క నీళ్లు పడితే రోడ్లు అన్ని చెరువులు గా మారుతున్నాయని, ప్రధాన కూడలిలో వాహనాలు నిలిచిపోయాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని కార్పొరేషన్ ప్రజలకు స్వచమైన మంచినీటిని ప్రతీరోజు అందించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలని, పేద ప్రజలకు ఇండ్లను, ఇండ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపిఐ 2టౌన్ ఏరియా కార్యదర్శి యానాలి. సాంబశివ రెడీ మాట్లాడుతూ 2టౌన్ ఏరియా సిపిఐ మహా సభ జూలై 1న జయప్రదం చేయాలని అన్నారు. ఈ మహసభ స్థానిక బైపాస్ రోడ్ లో గురుప్రసాద్ భవన్ లో జరుగుతుందని వీరిలో నిర్మాణపరమైన చర్చలు జరుగుతాయన్నారు. ఈసమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల. శ్రీనివాసరావు, నాయకులు బోడ. వీరన్న,ఎస్ కే . సైదా, జాల.నరసింహారావు, ఎస్కే చానా, కే సతీష్ రెడ్డి, భద్రం,ఎండీ మజీద్, పోటు. పూర్ణయ్య, పి.మోహనరావు, బోడ. రమేష్,సి హెచ్ దుర్గానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యునిగా నామినేట్ అయిన టి.ఎస్. పవన్ కుమార్




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ లో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న టి.ఎస్. పవన్ కుమార్ ని జెబిసిసిఐ 11వ స్టాండర్డైజేషన్ కమిటీకి, భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) తరఫున సభ్యునిగా నామినేట్ అయ్యారు. ఈ సందర్భంగా ఏబికేఎంఎస్,బిఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు పి. మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ చరిత్రలో మొట్టమొదటిసారిగా బిఎంఎస్ యూనియన్ తరఫున స్టాండర్డైజేషన్ కమిటీలో ప్రాతినిధ్యం లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన కొత్తకాపు లక్ష్మారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందంలో, క్యాడర్ స్కీమ్, ప్రమోషన్లు, డిజిగ్నేషన్ల మార్పులు వంటి ముఖ్యమైన అంశాలు స్టాండర్డైజేషన్ కమిటీలో చర్చించబడి తుది నిర్ణయాలు తీసుకోబడతాయని వివరించారు. ఈ కమిటీలో భాగస్వామిగా టి.ఎస్. పవన్ కుమార్ సేవలు సింగరేణి కార్మికుల హితానికి ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కలిసిన బేతాలపాడు గ్రామస్తులు

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ )** -మండలంలోని బేతాలపాడు గ్రామస్తులు బుధవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను కొత్తగూడెం బూడిదగడ్డ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు.గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.తమ గ్రామంలో సమ్యసలను పరిష్కరించాలని కోరారు.సమస్యలతో కూడిన వినతి పత్రం ఎమ్మెల్యే కు అందించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ త్వరలోనే గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, భద్రాద్రి జిల్లా ఓ బి సి అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, ఓబిసి మండల అధ్యక్షుడు గోపు రామకృష్ణ నాయుడు (ఆర్కె), హరి, కిషన్, శంకర్, నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూతురు పుట్టిన రోజున రక్తదానం చేసిన తండ్రి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఈ. పిండిప్రోలు బుజ్జి కన్నయ్య తన కూతురు అభిజ్ఞ శ్రీ జన్మదిన వేడుక సందర్భంగా బుధవారం రక్తదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటువంటి రక్త దానాలు 35 సార్లు ఇవ్వటం జరిగిందని ,అంతేకాకుండా గత 25 సంవత్సరాల నుండి, తన తండ్రి పేరు మీద సేవా సంస్థను నడుపుతూ, రక్తదానం చేయండి అని పిలుపునిస్తూ, ముందుకు వెళు తున్నట్టు తెలిపారు. పిల్లల పుట్టిన రోజును గొప్ప పండుగగా భావించుకుంటూ ప్రతి సంవత్సరం మూడు లేక నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ఎంతోమందికి స్ఫూర్తి ని ఇస్తున్నట్లు తెలిపారు. పిండిప్రోలు రామయ్య సేవా సంస్థ ద్వారా, రానున్న రోజుల్లో అనేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. టేకులపల్లి ,పాల్వంచ మండల ప్రజలు ఇటువంటి రక్తదాన శిబిరాలను అందరు సహకరించాలని కోరారు.

# ఓపెన్ టెన్త్ పరీక్షా కేంద్రం సెంటర్ మంజూరు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 2025 -26 ఈ విద్యా సంవత్సరం నుండి ఓపెన్ టెన్త్, ఇంటర్ స్టడీ సెంటర్ కేంద్రాలు మంజూరు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్ బుధవారం తెలిపారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలు, ఇతరులు ఈసదవకాశాన్ని వినియోగించుకోగలరని సూచించారు. పూర్తి వివరాలకు సహాయ కో ఆర్డినేటర్ ఎంమోహన్ రావు మొబైల్ నెంబర్ 9704024681 కు సంప్రదించగలరన్నారు.

# తండ్రి లేని అనాథ ముస్లిం విద్యార్థులు స్కాలర్ షిప్ కై దరఖాస్తు చేసుకోండి

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** 1వ తరగతి నుండి డిగ్రీ వరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల లేద కాలేజీలో చదివే తండ్రిలేని అనాథ పేద ముస్లిమ్ విద్యార్థులకు హైద్రాబాద్ జకాత్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపకారవేతనాలు అందిస్తున్నారు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో గల అర్హులైన అనాథ విద్యార్థుల నుండి జూలై 28వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకొన్నబడును,విద్యార్థి ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్థి పాస్ ఫోటోతల్లి ఆధార్ కార్డు జిరాక్స్,తండ్రి మరణ ధృవీకరణపత్రం జిరాక్స్, బొనఫైడ్ సర్టిఫికెట్ ఒరిజినల్. (2025-26), తల్లి బ్యాంకు ఎకౌంటు జిరాక్స్ (స్కూల్ విద్యార్థులకు), ప్రోగ్రెస్ కార్డ్ జిరాక్స్, ఫీజ్ రిసిప్ట్ జిరాక్స్ (ప్రైవేట్ స్కూల్), రేషన్ కార్డ్ జిరాక్స్ తీసుకురావాలి.ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు స్టూడెంట్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కావాలి మరిన్ని వివరాలకు హైదరాబాద్ జకాత్ చారిటబుల్ ట్రస్ట్, ఖమ్మం 9866556876 సంప్రదించగలరు.

# రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ఫ్యాట్స్, పెన్నుల పంపిణీ






**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) –** రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం చర్ల రోడ్డులో ఉన్న నన్నపనేని మోహన్ హైస్కూల్ యందు రోటరీ మాండేటరీ బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో, స్కూల్లో విద్య అభ్యాసిస్తున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దారా బాలాజీ రావు, సెక్రెటరీ విద్యాసాగర్ పాస్ట్ ప్రెసిడెంట్ వీరయ్య బాబు, యశోద రామచంద్రరావు, మహమ్మద్ రఫీ ఫాస్ట్ ప్రెసిడెంట్, తెలుగుదేశం పార్టీ మహబూబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఎస్.కె షేక్ అజిమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కారుణ్య నియామక అభ్యర్థులతో ముఖాముఖీ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు బుధవారం కారుణ్య నియామకాల కొరకు ఆర్.సి.హెచ్.పి, ఏరియా వర్క్ షాప్ నందు విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మరణించిన ఉద్యోగుల వారసులు నాలుగురికి పద్మావతి ఖని ఏజెంట్ కార్యాలయంలో ముఖాముఖీ (కౌన్సిలింగ్) ఇవ్వడం జరిగింది. మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి ఖని మైన్ ఏజెంట్ బి.రవీందర్, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డిజిఎం (ఈ,ఎం) టి. శ్రీకాంత్, ఎస్ఈ (ఈ,ఎం) ఎస్.కే కరీముల్లా, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మజ్జి మురళి, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా అడ్మిషన్లు



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్ ) –** పినపాక డివిజన్ లో ప్రైవేట్ స్కూల్లు, కాలేజీలలో విద్యాహక్కుచట్టానికి విరుద్ధంగా అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మదాసు. అఖిల్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ బ్రోచర్ల తోటి విద్యార్థులను తల్లిదండ్రులను తప్పు దోవ పట్టిస్తూ ప్రైవేటు యాజమాన్యాలు అడ్మిషన్ల పేర్లతోటి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారి దగ్గర ఉరంచుకొని ఫీజు కడితే ఇస్తామని లేకుంటే ఇవ్వమని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినేలా నడుచుకుంటున్నాయని అన్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థి, విద్యార్థులను సమీకరించు కొని పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

# చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి

### టిపిసిసి సభ్యులు జేబీ శౌరి



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్‌న్యూస్)–** కూలీలైన్ ప్రాంతంలో గల కూరగాయల మార్కెట్ వాసుల పరిస్థితి చూస్తుంటే ముందుకు పోతే నుయ్యి వెనక్కి పోతే గొయ్యి అనేలా ఉందని టిపిసిసి సభ్యులు జేబీ శౌరి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, వారి యంత్రాంగం అలాగే సింగరేణి ఎస్టేట్ అధికారుల బాధ్యతారాహిత్యం, సుమారు గత పది సంవత్సరాల క్రితం ముందు కూలి లైన్ వెల్ఫేర్ సెంటర్, స్కూల్ సెంటర్ అలాగే పాత కోటర్స్ అన్ని ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం కట్టించారన్నారు. అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న తర్వాత అక్కడి బజార్లో రోడ్లు తోపుడు బండ్లు పెట్టుకొని కూరగాయలు అమ్ముకుంటున్న వాళ్ళందరి విజ్ఞప్తి మేరకు ఆనాటి శాసనసభ్యులు చొరవతో అటు ఖాళీ స్థలంలో తోపుడు బండ్లు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇది జరిగి సుమారు 10 సంవత్సరాలు కావస్తుంది. అయితే అప్పటినుండి ఏదో ఒక కారణంగా వాళ్ళు వ్యాపారాలు చేసుకుంటూ అట్లా బ్రతుకుతున్నారు. అయితే మళ్లీ ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే వారు ఉంటున్న స్థలంలో మంచి షాపింగ్ కాంప్లెక్స్ కట్టిస్తానని వారికి చెప్పి వారిని స్థలం ఖాళీ చేయించి ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ 50 లక్షలు మంజూరు చేయించారన్నారని, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దాని తర్వాత అట్టి నిర్మాణాన్ని సింగరేణి అధికారులు అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితుల వల్ల రాజకీయ పార్టీ నాయకులు,సింగరేణి, కార్పొరేషన్ అధికారులు వీళ్ళందరూ కలిపి అక్కడ ఉన్న చిరు వ్యాపారస్తులు కూరగాయలు అమ్ముకునేటువంటి సుమారు 50 కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కావున తక్షణమే జిల్లా కలెక్టర్ దీనిపై సమగ్ర విచారణ జరిపి చిరు వ్యాపారులకు న్యాయం చేయవలసిందిగా వారికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ కరీం,స్థానిక వ్యాపారులు నవీన్, బర్కత్,చందర్,లక్ష్మి,చిట్టి,కవిత, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇళ్ల లబ్ధిదారులు

### ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

### లేళ్ల గోపాల్ రెడ్డి





**జూ ల వా ఠ ం పా డ ం , సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పడమట నరసాపురం గ్రామంలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. మొదటి విడత 27 మంది ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందుకున్నామని లబ్ధిదారులు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు లేళ్ల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా తమ గ్రామంలో 27 మంది అర్హులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తమ గ్రామంలో పర్యటించిన సందర్భంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందుకోవడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజాసంక్షేమం నిరంతరాయంగా కొనసాగుతుందని, పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని రెండవ విడతలో గ్రామానికి పెద్ద మొత్తంలో ఇళ్లు మంజూరు అవుతాయని వ్యక్తం చేసారు. తమ గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్ వద్దు – భవిష్యత్తు ముద్దు





### టూ టౌన్ సీఐ ప్రతాప్ యువతకు పిలుపు

### సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచనల తో టూ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాల సందర్భంగా చుంచుపల్లి మండలం లోని ధన్బాద్ పరిధిలోగల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో విద్యార్థులకు డ్రగ్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సీఐ ప్రతాప్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించడం సమాజం ప్రధాన బాధ్యత అని చుట్టూ జరుగుతున్న అనైతిక కార్యకలాపాల గురించి వారిలో అవగాహన పెంచాలన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావం ఇప్పుడు పల్లెప్రాంతాలకూ విస్తరించిందనీ,వీటి నుంచి యువతను కాపాడుకోవాలి" అని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణాకు సులభ మార్గాలనీ, విద్యార్థులు,యువత వీటికి బలవుతున్నారనీ,మత్తులో ఉన్న వ్యక్తి తన చర్యల్ని గుర్తించలేని స్థితికి చేరతాడనీ,ఈ అలవాటు అనేక ఆరోగ్య సమస్యలతో పాటు నేరపూరిత జీవితానికి దారితీస్తుందన్నారు. అంతేకాకుండా సరదా కోసం అయినా డ్రగ్స్ వైపు అడుగు వేయకండనీ,ఇవి కేవలం వ్యక్తిని కాదు, కుటుంబాన్నీ నాశనం చేస్తాయనితెలిపారు. డ్రగ్స్‌కి బలైపోకుండా మీ భవిష్యత్తును కాపాడుకోనీ విజేతలుగా ఎదగండి" అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోలీసులు ముందుగానే తీసుకుంటున్న జాగ్రత్త చర్యలు, ప్రజల్లో విస్తృత అవగాహన పెంచే కార్యక్రమాలు అభినందనీయంగా నిలుస్తున్నాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్ మృతి

### సంతాపం తెలిపిన కొత్వాల

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ కిషన్ నాయక్ బుధవారం అనారోగ్యంతో మరణించారు. పాల్వంచ మండలం పరిధి పాండురంగపురం లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళు లర్పించారు. ఆయన కుమార్తె డాక్టర్ బిందు పల్లవి తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కిషన్ నాయక్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పాకలపాటి రోశయ్య చౌదరి, మైనేని వెంకటేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ మహిళలకు పెద్దపీట

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం కాయం

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ వచ్చాక ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఎలాంటి ఆదరణ లభించలేదని, సంక్షేమ పథకాల నుంచి మొదలుకొని క్యాబినెట్ బెర్తుల దాకా అడుగడుగునా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయమే చేశారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆరోపించారు. బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్,హరీష్ రావు, కవితకు 10 సంవత్సరాలు మహిళలు గుర్తురాలేదని విమర్శించారు. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత అన్ని గుర్తుకొస్తున్నాయని, 10 సంవత్సరాల లో వారు ఇచ్చిన మాటలు ఎక్కడికిపోయాయని ప్రశ్నించారు. 2023 డిసెంబర్ 7న గద్దెక్కిన కాంగ్రెస్ స్త్రీ సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ మహిళలకు పెద్దపిట వేసిందని, సీతక్క, సురేఖ లాంటి వాళ్లకు క్యాబినెట్లో అవకాశం దక్కిందన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళలను ఓనర్లుగా



చేసినటువంటి ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా పరిశ్రమకవేత్తలుగా తీర్చిదిద్దుతూ వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదన్నారు. 200 యూనిట్ కరెంటు తో పాటు సన్న బియ్యాన్ని, 500 సబ్సిడీ గ్యాస్ ను అందిస్తున్నదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే మహారాణులుగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ , మహిళా కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బోడ దివ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి, హైమా, రమాదేవి, శారద, పద్మ, విద్య, అరుణ, శ్రీలక్ష్మి భవాని, విజయలక్ష్మి,పద్మ, శ్రీలత రెడ్డి, సుశీల, రాజేశ్వరి, రజనీ, వార్డు మెంబర్ మాజీ సర్పంచులు మహిళా కాంగ్రెస్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం పోలీస్‌ల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు




**కరకగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ 25లో భాగంగా పై అధికారులు ఆదేశాలు మేరకు బుదవారం కరకగూడెం మండలం అనంతరం గ్రామంలో పోలీసు వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో సుమారుగా 50 మంది యువత తమ బైకులతో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఒక్కరు కూడా మంచి సమాజాన్ని నిర్మించడం కోసం ఎవరైనా మత్తు పదార్థాలు వాడిన,అమ్మిన, సరఫరా చేసిన వారి గురించి పోలీసు వారికి వెంటనే తెలియపరచాలని కోరడం జరిగింది ప్రతి ఒక్కరూ కూడా ఈ డ్రగ్స్ ని నిర్మూలించడంలో ప్రముఖ పాత్ర పోషించాలని ఈ బైక్ ర్యాలీ సందర్భంగా పోలీస్ వారు ప్రజల్ని కోరారు.

# సీతారామ మినీ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌ను స్వాగతిస్తున్నాం

### గ్రామసభలు త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించాలి

### సిపిఎం పోరాట ఫలితమే మినీ డిస్ట్రిబ్యూటరీలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** సీతారామ ప్రాజెక్టు పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలను తవ్వడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, గ్రామ సభల ద్వారా భూములు సేకరణ చేస్తామని ప్రకటించడాన్ని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ స్వాగతిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల ఆకాంక్ష మేరకు నిర్మితవుతుందన్నారు. ఈ జిల్లాలో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా ఈ జిల్లా ప్రజానీకానికి, భూములకు నీళ్లు రావాలనే ఆందోళనను, ఉద్యమాన్ని సిపిఎం ప్రారంభించిందని, సిపిఎం ఉద్యమ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన పరిణామమన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వడానికి తగిన భూమి సేకరణ త్వరగా జరపాలని అన్నారు. అందుకు గ్రామసభలు పెట్టాలని రైతాంగానికి భూములు కోల్పోయే ప్రజలకు వివరించాలని, వారిని చైతన్యం చేసి భూమి సేకరణ చేయాలని అందుకు సిపిఎం శ్రేణులు సహకరిస్తాయని అన్నారు. భూములు కోల్పోతున్న రైతాంగానికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం రూ 382.97 కోట్లు నిధులు కేటాయించినట్టుగా సీతారామ ప్రాజెక్టు డిఈ రాణి ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు. కానీ భూ సేకరణకు ఈ నిధులు సరిపోవని అన్నారు . సకాలంలో నిధులు విడుదల చేసి భూమి సేకరణ చేసి పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. గ్రామసభలు నిర్వహించడం ఎంజాయ్మెంట్ సర్వేలో మొదటి దశలో 41.813 వేల ఎకరాలకు నీరు అందుతుందని, చెరువులు,కుంటలు నింపాలని కోరారు. అలాగే పలు మండలాలలో ఉన్నటువంటి ఫారెస్ట్ సమస్యను పరిష్కరించకుండా పనులు ప్రారంభిస్తే మధ్యలో ఆగిపోయే ప్రమాదం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న మొత్తం భూములకు నీళ్లు ఇవ్వాలని కోరారు. మొదటిదశ అశ్వాపురం, బూర్గంపాడు, పాల్వంచ, ములకలపల్లి, సుజాతనగర్, చంద్రుగొండ, చుంచుపల్లి, కొత్తగూడెం, అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు నీరు చేరుతుందని అధికారులు తెలిపారని, కానీ ఇల్లందు, టేకులపల్లి, కామేపల్లి మండలాల మీదుగా బయ్యారం పెద్ద చెరువుకు నీరు చేరవలసి ఉందని వీటికి సంబంధించినటువంటి వివరాలు ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ప్రజలకు తెలియజేయడం లేదని ఆరోపించారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని సిపిఎం కోరుతుందని అన్నారు. భూసేకరణ కోసం పర్యటించే బృందాలకు సిపిఎం సహకరిస్తుందని అన్నారు. భూసేకరణ వలన భూమి కోల్పోయిన రైతులకు పెరిగిన ధరలకునుగుణంగా తగిన నష్టపరిహారం చెల్లించకుంటె పోరాటం తప్పదని అన్నారు. ఇప్పటికే అమ్మగారి పల్లిలోని రైతాంగానికి నష్టపరిహారం చెల్లించమని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ నేటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదని వారికి నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ప్రాణం తీసిన ఇద్దరి యువకుల మధ్య వివాదం



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలంలో ఇద్దరి యువకుల మధ్య వివాదం, ఒక యువకుడి ప్రాణాలు తీసింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.. భద్రాచలం పట్టణం పరిధిలో శిల్పనగర్ కాలనీలో థమ్సప్ ట్రాలీ వాహనంలో ప్రయాణిస్తున్న యువకుడికి, ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మరో యువకుడికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ వాదన అనంతరం, ద్విచక్ర వాహనంపై ఉన్న యువకుడు ట్రాలీ వాహనం పైన దూసుకెళ్లడంతో యువకుడు అదుపుతప్పి కింద పడిపోయాడు. అప్పటికే వేగంగా సాగుతున్న ట్రాలీ వాహనం అతనిని ఢీకొనడంతో ఘటనాస్థలంలోనే అక్కడికి అక్కడే యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు భద్రాచలంలోని ముదిరాజ్ బజార్కు చెందిన మనోజ్ గా గుర్తించారు. ఈ ఘటనకు పాత కక్షలే కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ విషాద సంఘటనతో శిల్పనగర్ ప్రాంతంలో తీవ్ర విషాదచాయలు అలముకున్నాయి. యువకుల మధ్య చిన్నతనపు వివాదాలు ఇంతటి భయానక ముగింపుకు దారితీయడం ఆందోళన కలిగిస్తోంది.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### -సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపు



వైరాసూరియమేజర్ న్యూస్::

వైరా మండలం గన్నవరం గ్రామంలో ఈనెల 27, 28 తేదీల్లో శుక్ర శనివారాల్లో వైరా మండల స్థాయి సిపిఎం పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని మండలంలో గల పార్టీ సభ్యులందరూ హాజరై రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 గం లకు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పార్టీ క్లాసులను ప్రారంభించి పార్టీ రాజకీయ తీర్మానం బిపాఠం ను సభ్యులకు బోధిస్తారని అన్నారు. అదేరోజు మధ్యాహ్నం మతం- మతోన్మాదం పాఠంను సిపిఎం జిల్లా నాయకులు కామ్రేడ్ బోడపట్ల రవీందర్ బోధిస్తారని, 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు పార్టీ కార్యక్రమం బి సిపిఎం విశిష్టత అను పాఠ్యాంశాన్ని సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పొన్నం వెంకటేశ్వరరావు బోధిస్తారని, అదేరోజు మధ్యాహ్నం క్లాసులో పార్టీ నిర్మాణం-కర్తవ్యాలు అనే పాఠంను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బొంతు రాంబాబు బోధిస్తారని అన్నారు. గన్నవరం గ్రామంలో రెండు రోజులపాటు జరిగే పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులకు సభ్యులందరూ సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం...

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య.

-పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ.

-చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో):

చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, వంటగది, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో మొదటి తరగతి, ఐదవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంగ్లీష్ లో మాట్లాడారు. పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త వర్క్ బుక్స్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తున్నామని తెలిపారు. విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని, తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు . కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తులో గొప్ప ఉద్యోగాలు సాధించుకోవచ్చు అని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం అన్నం, కూరలు, కోడిగుడ్డు నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# ఏం సాధించారని సంబురాలు..?

### -బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు.....



చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

ఏం సాధించారని సంబరాలు చేసుకుంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులను జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య అధ్యక్షతన లచ్చగూడెం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతును రాజును చేయాలన్న ఉద్దేశంతో పంటకు పెట్టుబడి సాయంగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రారంభించారన్నారు. కేసీఆర్ తొమ్మిదేళ్లలో రైతుబంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడుదతల్లో రూ.75వేలకోట్లు జమ చేశారని తెలిపారు. కానీ, ఈనాడు కాంగ్రెస్ తరహాలో హంగామా చేయలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటిసారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి రూ.7500 కాకుండా రూ.5000 ఇచ్చారని.. రెండో విడుతలో ఎగ్గొట్టారని.. సంవత్సరానికి మూడు పంటకు ఇస్తానన్న రైతు భరోసా ఎగ్గొట్టినందుకు సంబురాలు చేసుకోవాలా? అని ప్రశ్నించారు.

**రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఎగవేత.....**

అన్నిరకాల వడ్లకు బోనస్ అని చెప్పి సన్నాలకు అని మాట మార్చినందుకు బోనస్ ఎగ్గొట్టినందుకా? వరంగల్ రైతు డిక్లరేషన్ ఆటకెక్కించినందుకా ? రైతుబీమా ప్రీమియం కట్టనందుకా..? కౌలు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా ఇంకా అమలు చేయనందుకా ? రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా రైతు నడ్డి విరుస్తున్నందుకా? మీ సంబరాలు అంటూ నిలదీశారు. కేసీఆర్ పరిపాలనలో వ్యవసాయం పండగ అయితే.. రేవంత్ రెడ్డి పరిపాలనలో వ్యవసాయం దండగ అయినందుకా..? నీ సంవత్సరన్నర పరిపాలనలో 500 మదికిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా ? నీ పరిపాలనలో పండించిన ధాన్యం సకాలంలో అమ్ముకోలేక కల్లాల పై పిట్టల్లాగా రైతులు రాలిపోయినందుకా ? ఎందుకు చేసుకోవాలి సంబరాలు రేవంత్ రెడ్డి ? అంటూ ఘాటుగా ప్రశ్నించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి కోసమే......**

కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నావని.. ఇది ఎన్నికల స్టంట్‌గానే రైతులు చూస్తున్నారని.. ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలని సూచించారు. ఎగ్గొట్టిన రైతు భరోసా కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన చాలామంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు.. అన్ని రకాల వడ్లకు పాత సీజన్లతో సహా రూ.500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు నాయకులు తాత ప్రసాద్ మంకిన రమేష్ వేముల నర్సయ్య గడ్డం శ్రీను మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ లచ్చగూడెం మాజీ సర్పంచ్ గురజాల ఝాన్సీ వంకాయలపాటి సత్యనారాయణ షేక్ మదర్ మీరాసాహెబ్ చాట్ల భగవాన్ పిన్నెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పల్లె దవాఖానాలు

### -ఐద్వా నాయకులు పాలడుగు దవాఖాన సందర్శన





వైరాసూర్యామేజర్ న్యూస్::

పల్లెల్లో గల పల్లె దవాఖానాలు డాక్టర్లు, సిబ్బంది, మందులు లేమితో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో పల్లె దవాఖానాలు పడకేశాయని ఐద్వా వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ అన్నారు.వైరా మండల పరిధిలో గల పాలడుగు పల్లె దవాఖాన సబ్ సెంటర్ ను భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో పాలడుగు దవాఖానను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. దవఖాన బిల్డింగు కూలిపోయే స్థితిలో ఉంది. ఇక్కడి డాక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. అదేవిధంగా దవాఖానాలో పాము కాటుకు ,కుక్క కాటుకు మందులు అందుబాటులో లేవని ఐద్వా బృందం దృష్టికి వచ్చాయి. పల్లెల్లో పేదలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని లక్ష్యంతో ఏర్పాటు చేసిన దవాఖానాల్లో డాక్టర్లు మందులు లేక పేద ప్రజలకు జబ్బు చేస్తే దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ హాస్పిటల్స్ వెళ్ళవలసి వస్తుందని తద్వారా పేదలు ఆర్థిక భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. కుక్క కాటు పాము కాటుకు గురైన వారు దవాఖానాలో డాక్టర్లు లేక దూర ప్రాంతంలో గల దవాఖాన కు వెళ్లే లోపు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని బిల్డింగులేని దవాఖానాలు బిల్డింగును నిర్మించాలని దవాఖానాల్లో కుక్కకాటుకు పాముకాటుకు మందులు అందులో బాటులో ఉంచాలి అని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైందని డెంగ్యూ , మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పల్లెల్లో గల పేదల ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ప్రజల సమీకరించి ఉద్యమం చేయవలసి వస్తుందని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకులు షేక్ మజీద్ బి, షేక్ రెహానా, షేక్ సైనాబీ , సిహెచ్ రేణుక, ఝాన్సీ రాణి, షేక్ ఖాతున్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన పరికరాలతో వైద్య సేవలు

### -ఈఎంఆర్ఐ,గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ

### -ఉమ్మడి జిల్లా మేనేజర్ శివకుమార్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

జిల్లా వ్యాప్తంగా అధునాతన పరికరాలతో నియోనేటల్ వైద్య సేవలు అందిస్తున్నట్లు ఈఎంఆర్ఐ, గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సీహెచ్సీ ఆసుపత్రి వద్ద బుధవారం నియోనేటల్ వైద్య సేవలు గురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ...ఖమ్మం జిల్లా లో 21,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 28,108 అంబులెన్స్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఒక్కో వాహనం కనీసం నెలకు 120 వివిధ రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని వివిధ రకాల అత్యవసరాలలో హాస్పిటల్ కు వెళ్లాలని అనుకునే వారు తప్పకుండా 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాకు తొలిసారిగా నియోనేటల్ వాహనం మంజూరైనట్లు తెలిపారు. ఈ వాహనంలో అనేక అత్యాధునిక వైద్య పరికరాలు ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని అన్నారు. నవజాత శిశు సంరక్షణ కోసం ఈ వాహనమును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వాహనం ద్వారా వైద్య సేవలు పొందేందుకు అవసరమైన అవగాహన కోసం వైద్యులకు ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వీసులో నిత్యం అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ అధికారి దుర్గాప్రసాద్,108 సిబ్బంది,అజీమ్,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# శాంతి మార్గ్ మే...హక్ సే లడ్నే కే లియే.. ఆర్ పి వి.. సంసిద్ధ్...

-ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం శాంతి మార్గ ఉద్యమాలకు ఆర్ పి వి శ్రీకారం..

-ఆర్పివి సంస్థ విస్తరణలో తెలుగు రాష్ట్రాల్లో విశేషంగా జరుగుతున్న ఆదరణ..

-ఖమ్మం కార్పొరేషన్ 14 వ డివిజన్ గొల్లగూడెంలో రెండు ఆర్పివి నూతన కమిటీల నియామకం..

-జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ, సత్కారాలు..



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**

శాంతి మార్గ్ మే...హక్ సే లడ్నే కే లియే.. ఆర్ పి వి.. సంసిద్ధ్... హై.. ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం శాంతి మార్గ ఉద్యమాలకు ఆర్ పి వి సంస్థ సంసిద్ధంగా ఉంటూ..ఐక్యకార్యాచరణ ఉద్యమాలు శ్రీకారం చుట్టబోతుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ , జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు.. ఆర్పివి సంస్థ కమిటీల విస్తరణలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సంస్థకు విశేష ఆదరణ పెరుగుతుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు...బుధవారం ఖమ్మం కార్పొరేషన్ 14 వ డివిజన్ గొల్లగూడెంలో ప్రాంతంలో మస్జిద్ ఎ మదీన, మస్జిద్ ఎ అర్ఫా ల ప్రాంతాలలో రెండు ఆర్పివి నూతన కమిటీల నియామకం జరిగింది. సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ నేతృత్వంలో నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ, సత్కార కార్యక్రమాలు ఘనంగా జరిగాయి..ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ... ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ సంస్థ రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఎల్లవేళల పనిచేస్తుందని ఆయన అన్నారు.. ఒక భూముల పర్యవేక్షణతో పాటు అనేక సమస్యలు డిస్టర్బ్ చేసి ఉన్నాయని వాటి సమస్యల పరిష్కారం కోసం గాంధీయ శాంతి మార్గంలో ఐక్య కార్యచరణ ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పట్ల బడుగు బలహీన వర్గాల పట్ల సబ్బండ వర్గాలకు వివక్ష చూపుతున్న నేపథ్యంలో వివక్షతను రూపుమాపేందుకు తమ సంస్థ ముందుకు సాగుతుందని అన్నారు... ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం సూర్యాపేట మహబూబాబాద్ జిల్లాలలో పూర్తిస్థాయిలో కమిటీల నిర్వహణ జరిగిందని త్వరలో తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల్లో తమ కమిటీలను వేసుకొని సమస్యల పరిష్కారం కోసం శాంతి మార్గంలో దేశ రాజధాని హస్తీలలో కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీ హక్కుల సాధనలో భాగంగా షాది ఖానాల ఏర్పాటు స్థలాల ఏర్పాటు సాధించి ఈ అంశాలతో కార్యక్రమం కార్యచరణకు సంసిద్ధం కానుందని తెలిపారు.. ఖమ్మం జిల్లా తో పాటు సూర్యాపేట జిల్లా మహబూబాబాద్ జిల్లా లలో నూతన కమిటీల విస్తరణకు అపూర్వ స్పందన లభిస్తుందని, ఇదే స్ఫూర్తితో భారత దేశ వ్యాప్తంగా గల 29 రాష్ట్రాలలో నూతన కమిటీల నియామకం జరగబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్,సీనియర్ జర్నలిస్ట్ జానిపాషా తదితరులున్నారు..

# ఆల్ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమం

-హాజరైన ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ దొంతు

-దాతలను అభినందించిన ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పాండురంగయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఆల్ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమం నిర్వహిఒచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి,కపుల్స్,వనిత భక్త రామదాసు,20 20 – 20 23,కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం ఆల్ క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమం సందర్భంగా కొత్త లక్ష్మీకాంతమ్మ వీర రాఘవులు జ్ఞాపకార్థం రెండు బల్లాలు,కొత్తూరు ఆంజనేయ స్వామి దేవాలయానికి వారి కుటుంబ సభ్యులు అందజేశారు. భక్తుల సౌకర్యార్థం స్థానిక నేలకొండపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కొత్త యోగానందరావు రూపవతి పేరు మీద రెండు బల్లాలు,కొత్త సుశీల జనార్దన్ రావు పేర్ల మీద వారి కుటుంబ సభ్యులు స్థానిక దేవాలయ చైర్మన్ కనమర్లపూడి రమేష్ పూజారి మధుసూదనచార్యుల ఆధ్వర్యంలో అందజేశారు.రైతులకు పనిముట్లు షుగర్ టెస్టులు ఆర్మీలో పనిచేసే రిటైర్ అయిన వార్లను గుర్తించి వారికి సాంప్రదాయ పద్ధతిలో బట్టలు పెట్టి సన్మానం. వర్షాకాలం చెప్పులు కొట్టుకునే వాళ్ళకి గొడుగు వాళ్లకి పనిచేసుకునే కిట్టు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ దొంతు పాండురంగయ్య,సూరిశెట్టి నరసింహమూర్తి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ధారా నరసింహారావు,దారా మల్లికార్జునరావు,రీజియన్ చైర్మన్స్ కొత్త రమేష్,తేల్లాకుల అశోక్,జోన్ చైర్మన్ స్ దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి, గిరిజారాణి,అధ్యక్షులు, నాగుబండి శ్రీనివాసరావు, మేళ్లచెరువు సర్వేశ్వరరావు,బోనగిరి రామసేసయ్య,కొత్త శారదా దేవి,కొత్త కిరణ్,కొత్త నవ్య, డిస్టిక్ ఆఫీసర్స్,దోసపాటి చంద్రశేఖర్,తెల్లాకుల జయశ్రీ,కొత్త కరుణ, షరాబు పవన్,కురువెల్ల స్వాతి,బోనగిరి యుగంధర్,క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.నేలకొండపల్లి మండలంలో ఇంత చక్కటి సేవా కార్యక్రమాలు చేసిన లీడర్స్ను ఆఫీసర్స్ ను ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరావు ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు అభినందనలు తెలియజేశారు.

# పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి....

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

-ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వానలు రాక ముందే కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చొరవతో కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండకుండా, ఎక్కడా చెత్త పేరుకొని పోకుండా, దుర్గందం రాకుండా 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకుని గత 20 రోజులుగా ప్రతి డివిజన్ లో ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నారని అన్నారు.ప్రతి ఇంటి నుంచి చెత్తను రోజూ సేకరిస్తున్నట్లు, రోడ్లు, డ్రైయిన్ లలో చెత్త వేయవద్దని అన్నారు. పరిశుభ్రమైన ఖమ్మం తయారు చేసేందుకు కార్పొరేషన్ చేసే కృషికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు, మన పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి డివిజన్ లో ఉన్న డ్రైయిన్లను శుభ్రం చేయడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 11వ డివిజన్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని, రోడ్లను, డ్రైయిన్ లను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు.

20 రోజుల క్రితం వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణకు వంద రోజుల స్పెషల్ డ్రైవ్ చేపట్టామని అన్నారు. అంతకుముందు మంత్రివర్యులు వరదయ్య నగర్ లో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

ఏనుకూరు ఎస్సై ఉఫాతుల్ రఫీ.

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**




విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఏన్కూర్ ఎస్ఐ ఉఫాతుల్ రఫీ కోరారు. స్థానిక గురుకుల పాఠశాలలో బుధవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. విద్యార్థులు చిన్ననాటి నుండే మంచి ఆశయాలతో ఎదగాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని అన్నారు. విద్యార్థులు చెడు వేసనాలకు దూరంగా ఉండి కష్టపడి చదవాలని కోరారు. డ్రగ్స్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.అనంతరం డ్రగ్స్ నిర్మూలిత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తుడి శ్రీనివాసరెడ్డి , హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి,పోలీస్ సిబ్బంది శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాని ఆదర్శంగా నిలుపాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-వన మహోత్సవానికి నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయండి., -మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యచరణ.

-చింతకాని మండలం వందనం గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పచ్చదనం పెంపొందించేందుకు నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలు సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ చింతకాని మండలంలో బుధవారం పర్యటించారు. వందనం గ్రామంలోని నర్సరీ ని సందర్శించి, నర్సరీ అంతా కలియతిరిగి మొక్కలను పరిశీలించారు. జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని, మొక్కల సంరక్షణకు చేయాల్సిన కార్యచరణ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాకు ఆదర్శంగా నిలపాలన్నారు. గతం కంటే స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో ప్రతి శాఖ, వారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్ మొదలైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు నిర్వహించాలన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇళ్లకు పంపిణి చేసే మొక్కల పెంపకం సైతం అధికారులు పరిశీలించాలని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్ష ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్, వందనం గ్రామంలోని స్వయంభు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంను దర్శించుకున్నారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆశ్వీరాదం ఇచ్చి స్వామివారి శేషవస్త్రం, తీర్థాప్రసాదాలు కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, చింతకాని ఎంపీడివో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నేకల్లు రైతు వేదికలో అవగాహన సదస్సు

- ఏఈఓస్ - కూసుమంచి, నేలకొండపల్లి,
- నాణ్యమైన విత్తనం - రైతన్నకు





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలో పొన్నకల్ లోబుధవారం జరిగిన రైతు వేదిక నందు కుసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచలకులు బి. సరిత డివిజన్ సిబ్బంది ఏఇవోలకు వానాకాలం సీజనకు సంబంధించిన సనాహక సమావేశం మరియు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏఈఓలకు వానాకాలం సీజన్ లో చేయాల్సిన పథకాలు రైతులకు ఇవ్వాల్సిన సలహాలు సూచనలు దిశా నిర్దేశం చేశారు. విత్తనాలు నకిలీవి రాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వరి,పత్తి, మిర్చి మొక్కజొన్న పంటలకు సంబంధించిన విత్తన మోతాదు, చీడపీడలు మొదలైన వాటి గురించి వివరించారు. పత్తిలో బీటీ 3 విత్తనాలు వేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు పామాయిల్ సాగు వస్తున్న చేయాలని ప్రోత్సహిoచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలపాలెం, ఖమ్మం రూరల్ మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద విదార్థిని,విద్యార్థులకు చేయూతను అందించారు

-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ నందు నిరుపేదల కుటుంబాలకు సుమారు పదిహేను కుటుంబాలకు చెందిన విదార్థిని,విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ బుక్స్,ప్యాడ్లు, పలకలు మరియు కంబాక్స్ కిట్స్ లను అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విదార్థిని,విద్యార్థులకు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు మన ఎదులాపురం మున్సిపాలిటీ కి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే వారికి చదువుకోవడానికి విధర్థిని,విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, నాగయ్య, అబ్దుల్,కళ్లెం.శేష్ రెడ్డి,ప్రియాంక, నవీన్, మెఫీ వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి

-మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు

-జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.రాజశేఖర్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్. రాజశేఖర్ గౌడ్ సూచించారు.స్థానిక కమ్యూనీటి హెల్త్ సెంటర్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. పేషెంట్ల వద్దకు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.రోగులకు అందిస్తున్న భోజనం ను పరిశీలించారు.అనంతరం వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీజనల్ వ్యాధులు కాలం ప్రారంభమైనందున్న ప్రజలకు అవగాహాన కల్పించాలని సూచించారు.
పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని సీహెచ్సీ లలో మెరుగైన వెద్య సేవలు అందించేందుకు తగిన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విధులు పట్ల నిర్లక్ష్యమును సహించేది లేదని హెచ్చరించారు. సమయపాలన పాటించాలని ఆదేశించారు. రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంగళ,సిబ్బంది పాల్గొన్నారు.